అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 09 డిసెంబర్ 2025 పేజీలు : 04

# మీ అభిమానం నా ఆస్తి... కెప్టెన్ దీపిక

నా అవమానాలకు తలదించుకున్న
నా తల్లిదండ్రులు నేడు తల ఎత్తుకోగలరు
అంధుల క్రికెట్ కెప్టెన్ దీపిక



టి 20 కెప్టెన్ దీపికను సన్మానిస్తున్న మంత్రి సవిత, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యేలు రాజు సింధూర రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి,సినీ నటుడు సాయికుమార్.






సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవిత, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్,ఎస్పీ సతీష్ కుమార్,ఎమ్మెల్యే రాజు,ఎమ్మెల్యే సింధూర రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి,టి20 అందుల క్రికెట్ కెప్టెన్ దీపిక,సినీ నటుడు సాయికుమార్

**మడకశిర టౌన్ డిసెంబర్8 ప్రభాతవార్త**

మడకశిర ప్రజలు చూపించిన అభిమానం ముందు నేను మాట్లాడలేనని ఇంత అభిమానం చూపినందుకు నా జన్మ సార్థకం అయిందని మీ అందరి అభిమానమే నా ఆస్తి అంటూ ఆనందభాష్పాలు పెడుతూ వినం ప్రమతతో అంధుల క్రికెట్ కెప్టెన్ దీపిక పేర్కొన్నారు అందుల ప్రపంచ కప్ గెలుపొందిన నేపథ్యంలో మడకశిర ముద్దుబిడ్డ కెప్టెన్ దీపిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు తొలత ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి జూనియర్ కళాశాల వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.జాతీయ పతాకాలను చేతబట్టి డ్రమ్స్ కొడుతూ దీపికకు విజయ నినాదాలు చేస్తూ పూలు చల్లుతూ స్వాగతం పలుకుతూ ఉంటే దీపిక తన్వయత్వం చెందారు.అనంతరం జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సభలో దీపిక ప్రసంగిస్తూ 2019లో క్రికెట్ ఆటో లోకి వెళ్లానని అందుల క్రికెట్ ను ప్రోత్సహిస్తున్న మహంతిష్ ఆధ్వర్యంలో కర్ణాటకలో శిక్షణ పొంది , ఆడిన తొలి ప్రపంచకప్ ను సాధించడం అందులోనూ ఆ టీంకు నేను కెప్టెన్ గా ఉండడం కూడా అదృష్టంగా భావిస్తానని పేర్కొన్నారు సహజంగా గ్రుడ్డివారిని సమాజంలో తక్కువ చేసి చూస్తారని అలాంటి సమయంలో మా తల్లిదండ్రులు సైతం ఎంతో ఆవేదనతో తలదించుకున్న నేడు సాధించిన ఈ విజయంతో మా తల్లిదండ్రులు నేడు గర్వంగా తలెత్తుకోగలుగుతున్నారని ఆమె పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా సమర్థ ఫౌండేషన్ అధినేత మహంతిష్ 16 సంఘ లను ఏర్పాటుచేసి అంధులకు ప్రోత్సహిస్తున్నారని అదే విధంగా తాను కూడా వారి సంస్థ ద్వారా క్రికెట్ నేర్చుకొని బి3 కేటగిరిలో ఆడగల్గానన్నారు సహజ క్రికెట్కు, అందుల క్రికెట్కు చాలా వ్యత్యాసం ఉంటుందని బాలు వేగంగా వస్తున్నప్పుడు ఆ శబ్దాన్ని బట్టి బాలును గుర్తించి బ్యాటింగ్ చేస్తామని ఆమె తెలిపారు.ఇందులో పూర్తి కనిపించని వారిని తీ1 గా, రెండు మూడు మీటర్లు మాత్రమే చూడగలిగే వారు తీ2 గా,ఐదు ఆరు మీటర్లు చూడగలిగే వారు తీ3గా ఆడుతారని ఇందులో తాను బి త్రీ కేటగిరీలో క్రికెట్ ఆడానన్నారు ఎండ ఎక్కువగా ఉంటే మసకబారి బాలును గుర్తించలేమనికూడా ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచ దేశాల్లోనే ఇండియా జట్టు బలంగా ఉందని ఇదేస్ఫూర్తితో మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని ఆకాంక్ష ఉందని ఆమె వ్యక్తంచేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 10 లక్షల రూపాయలు ఆర్థిక సహకారాన్ని అందించడమే కాకుండా తనను మట్టిలో మాణిక్యం అంటూ అభినందించడం నన్ను ఎంతో ఉద్వేగానికి ఆనందానికి లోనయ్యానని ఆమె తెలిపింది ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ను తాను ఇంస్టాగ్రామ్ లో ఫాలో అవుతానని వారిలాగా భవిష్యత్తులో సేవలు చేయాలనే ఆకాంక్ష ఉందని పరోక్షంగా రాజకీయంగా సేవ చేయాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు.మంత్రి సవితమ్మ మాట్లాడుతూ సత్య సాయి జిల్లాలో ప్రతిభకు కొదవలేదని అవకాశాల్ని అందిపుచ్చు కొంటే ఎదగవచ్చని ఆమె పేర్కొన్నారు.మురళి నాయక్ దేశం కోసం ప్రాణమిచ్చిన దేశ సైనికుడు అయితే ప్రపంచం గర్వించే రీతిలో అందుల క్రికెట్కు కెప్టెన్గా వ్యవహరించి విజయం సాధించిన మడకశిర ముద్దుబిడ్డ ఈ జిల్లాకే కాదు రాష్ట్రానికి దేశానికి కూడా గర్వకారణమని ఆమె కొనియాడారు.సినీ నటుడు సాయికుమార్ మాట్లాడుతూ తనదైన డైలాగులతో సభ మొత్తం ఉత్సాహంతో విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే రీతిలో తన ప్రసంగాన్ని కొనసాగించారు కపిల్ దేవ్ తొలిసారిగా వరల్డ్ కప్ సాధిస్తే నేడు మడకశిర మట్టి ముద్దబిడ్డ దీపిక ఆడిన మొదటి ప్రపంచ కప్ పోటీల్లో తమ జట్టును విజయ పథంలో నిలిపి దేశంగర్వించే రీతిలో దీపికనిలువ కలిగింద ని ఆమె విజయం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం కావాలన్నారు. ప్రపంచ కప్ క్రికెట్ సాధించిన టీమ్లో ర్యాలీలో పాల్గొన్న ఆశ ఆనాడు నెరవేరక పోయినా నేడు దీపిక విజయంతో మడకశిరలో పాల్గొనే అవకాశం ఎమ్మెల్యే ఎంఎస్ రాజు కల్పిం చాడని పేర్కొన్నారు.ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ మడకశిర ముద్దుబిడ్డ దీపిక సాధించిన విజయంతో దేశంలోనే మడకశిరకు గుర్తింపు వచ్చిందని పేర్కొన్నారు దీపిక సాధించిన విజయానికి గుర్తుగా డిగ్రీ కళాశాల వద్ద గల ఇండోర్ స్టేడియానికి దీపిక పేరును పెట్టాలని కూడా కలెక్టర్కు విన్నవించారు.భారతదేశపు ఎల్లలు దాటి ప్రపంచం మడకశిర వైపు చూడడానికి దీపిక సాధించిన విజయమే ఎందుకు నిదర్శనం అన్నారు.అవకాశం లేని చోట అవకాశం సృష్టించుకుని తన వైకల్యాన్ని ఆయుధంగా మలుచుకొని మిగతా 4 లో...

# ఈఓ చోరీకి పాల్పడిన ఘటనపై సీఎం సీరియస్

- సీఎం ఆదేశాలతో ఆలయ ఈఓ సస్పెన్షన్ - ఈఓపై కేసు నమోదు అరెస్టు





మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ శివనారాయణ స్వామి , ఈఓ నుంచి స్వాధీనం చేసుకున్న వెండి, బంగారు, చీరలు తదితరాలు

**కదిరి, డిసెంబర్ 8 ప్రభాతవార్త**

కదిరి రూరల్ పరిధిలోని గంగమ్మ గుడిలో విలువైన వస్తువులను ఈఓనే చోరీ చేసిన ఘటనపై ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఈఓ మురళీకృష్ణను సస్పెన్షన్ చేస్తూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయంలోని వెండి ఆభరణాలు, విలువైన చీరలతో సహా ఇతరాత్ర విలువైన వస్తువులను అదే దేవాలయంలో ఎగ్జిక్యూటివ్ అధికారిగా విధులు నిర్వహించే మురళీకృష్ణ, కుటుంబ సభ్యులతో కలిసి ఆటోలో తీసుకెళ్తూ రెడ్ హ్యాండెడ్గా గ్రస్తులకు దొరికి పోయాడు. ఆలయ ఈఓని ఇలాంటి ఘటనకు పాల్పడటంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీరియస్గా తీసుకున్నారు. ఘనటనకు పాల్పడిన ఈఓ మురళీకృష్ణను సస్పెండ్ చేయాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఈఓను సస్పెన్షన్ చేస్తూ దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు ఇచ్చారు. దేవాదాయ శాఖ ఇనన్స్ పెక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇఓపై కేసు నమోదు చేశారు.

ఆలయ ఈఓ అరెస్టు రూ.6,23,600 విలువ చేసే వస్తువులు స్వాధీనం : డిఎస్పీ శివనారాయణస్వామి కదిరి రూరల్ పరిధిలోని ఎర్రదొడ్డి గంగమ్మ ఆలయ ఈఓ మురళీకృష్ణను అరెస్టు చేసి అతని నుంచి రూ.6,23,600 విలువ చేసే వెండి, విలువైన చీరలు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ శివనారాయణస్వామి తెలిపారు. సోమవారం స్థానిక రూరల్ పోలీస్స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను డిఎస్పీ వెల్లడించారు. ఎర్రదొడ్డి గంగమ్మ ఆలయంలో ఉన్నతాధికారుల ఆదేశాలు లేకుండా భక్తులు కానుకల రూపంలో ఇచ్చిన వెండి, బంగారు, చీరలను కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ ఈఓ ఆటోలో తీసుకెళ్తుండగా గ్రామస్తులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ విషయంపై దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఆలయ ఈఓను అదుపులోకి తీసుకుని పూర్తి స్థాయిలో విచారించి ఆలయ ఈఓ చోరీకి పాల్పడినట్లు తమ విచారణలో వెల్లడైందన్నారు. ఈఓపై కేసు నమోదు చేసి ఐదు కెజిల వెండి రెండు గ్రాముల బంగారు, 15 చీరలు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ తెలిపారు. ఆలయ ఈఓ మురళీకృష్ణ గతంలో కూడా తాను విధులు నిర్వహించిన తాడిపత్రిలో ఇలాంటి అక్రమాలకు పాల్పడినట్లు తెలిసిందని, ప్రస్తుతం పాలపాటి దిన్నె ఆంజినేయస్వామి, ఎర్రదొడ్డి గంగమ్మ ఆలయంలో గతంలో హుండీ చోరీ జరిగిందని, ఇందులో కూడా అతని పాత్ర ఉన్నట్లు అనుమానాలు ఉన్నాయన్నారు. ఆలయ ఈఓ అవినీతి ఆరోపణలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని డిఎస్పీ తెలిపారు. సమావేశంలో రూరల్ సిఐ నిరంజన్రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



# ఈనెల 11న బిజెపి బస్సుయాత్ర

## బస్సు యాత్ర ప్రారంభనకు కేంద్రమంత్రి నడ్డారాక
## 25న బస్సు యాత్ర అమరావతిలో ముగింపుకు అమిత్ షా రాక

**అనంతపురం, డిసెంబర్ 8, (ప్రభాతవార్త బ్యూరో)**

రాష్ట్ర క్యాబినెట్లో కీలక మంత్రులు ఒకరైన సత్య కుమార్ యాదవ్ (బిజెపి) ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మవరం నియోజకవర్గం నుంచి ఈనెల 11వ తేదీన బిజెపి బస్సుయాత్ర ప్రారంభం కానుంది. 11వ తేదీన ప్రారంభమై 25వ తేదీన అమరావతిలో బస్సు యాత్ర ముగిస్తుంది.. బస్సు యాత్ర ప్రారంభానికి కేంద్రమంత్రి నడ్డా , ఇతర ముఖ్యులు రానున్నారు. 25వ తేదీన ముగిసే బస్సు యాత్రకు కేంద్ర మంత్రి అమిత్ షా ముఖ్యఅతిథిగా రారన్నారు. బస్సు యాత్ర శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో ప్రారంభమై అక్కడే మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పాయ్ విగ్రహ ఆవిష్కరణ జరుగుతుంది. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహిస్తారు. బస్సు యాత్ర విజయవంతానికి బిజెపి నేతలు భారీ సన్నాహాలు చేస్తున్నారు.





శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర మండలం నీలకంఠాపురం గ్రామంలో సోమవారం మాజీ మంత్రి ఎన్ రఘువీరారెడ్డి నేతృత్వంలో నీలకంఠాపురం దేవస్థానములు కమిటీ వారి ఆధ్వర్యంలో మడకశిర శ్రీ అయ్యప్పస్వామి సేవాసమితి భక్తులచే పడిపూజ, అయ్యప్ప స్వాములచే భజన కార్యక్రమ దృశ్యాలివి..

# తాడిపత్రి లో వంకలు కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు

- ఎవరిని అడిగినా జెసి ప్రభాకర్ రెడ్డి, జెసి అస్మిత్ రెడ్డి పేరు చెబుతున్నారు.
- జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి



**అనంతపురం, డిసెంబర్ 8, (ప్రభాతవార్త బ్యూరో)**

అనంతపురం జిల్లా తాడపత్రి లోని పుట్లూరు రోడ్లో వంకలు కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు అని, వంకల కబ్జాలను ఆపకపోతే తాడపత్రి పట్టణం మునిగిపోయే ప్రమాదం ఉందని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. తాడిపత్రిలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న వంక ఆక్రమణలపై ఆయన సోమవారం జిల్లా కలెక్టర్ ఆనంద్ కు ఫిర్యాదు చేశారు. గ్రీవెన్స్ కార్యక్రమానికి వచ్చి లిఖితపూర్వకంగా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తాడపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా పుట్లూరు రోడ్డులో ఉన్న వంకను కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారన్నారు. దీని వలన వర్షాలు వచ్చిన సమయంలో కాలనీల్లోకి నీరు వస్తోందన్నారు. ఇది ఇంకా కొనసాగితే మొత్తం ఊరు మునిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సర్వే చేసి మిగిలిన స్థలాన్ని కాపాడాలని పెద్దారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎవర్ని అడిగిన మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రె,డ్డి ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి ల పేర్లు చెబుతున్నారు. వారికి గంజాయి పేకాట మీద ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదన్నారు. తాడిపత్రిలో పదవ తరగతి పిల్లోడు కూడా గంజాయి తీసుకుంటున్నాడని.. మహిళలకు భద్రత లేకుండా పోయిందన్నారు. నిత్యం ఎక్కడో ఒక చోట గొడవలు పడుతూనే ఉన్నారన్నారు. పోలీసులు కూడా ఇక్కడ అయిష్టంగానే పనిచేస్తున్న పరిస్థితి ఉందని పెద్దా రెడ్డి అన్నారు.

# ఏ బ్రాండ్ సిమెంటైనా రెడీ..!

- లైసెన్సు లేపాక్షి సిమెంట్... అమ్మేది అన్ని కంపెనీల బ్రాండ్
- సిమెంట్ పౌడర్ డంపింగ్... డిమాండ్ ను బట్టి పలు కంపెనీ పేర్లతో అంతర్ రాష్ట్ర వ్యాపారం
- ఆంధ్రాలో ప్యాకింగ్ తమిళనాడు, కర్ణాటక కు షిఫ్టింగ్
- గోరంట్ల మండలం గుత్తి వారి పల్లి లో వెలుగు చూసిన అక్రమ సిమెంట్ వ్యాపారం
- కోట్ల టర్నోవర్ చేస్తూ ప్రజలను మోసం చేసి కోట్లు గడించిన కర్నూలు వాసి
- కర్నూలులో గల కంపెనీ లైసెన్సు పేరుతో గోరంట్ల మండలం కోట్లాది వ్యాపారం..?
- లేపాక్షి సిమెంట్ డంపింగ్ గోడౌన్ పై విజిలెన్స్, అల్ట్రాటెక్ సిమెంట్ నిర్వాహకులు, జీఎస్టీ అధికారులు దాడులు
- రవాణాకు సిద్ధంగా ఉన్న మినీ లారీ తో పాటు.....335 సిమెంటు బస్తాలు, 88 అల్ట్రాటెక్ తిరుగుతూ గల కాళీ సంచులు సీజ్
- దాడుల్లో విజిలెన్స్ డిఎస్పి నాగభూషణ, సిఐ శ్రీనివాసులు, ఎస్సై గోపాల్ లు పాల్గొన్నారు.



ఫ్యాక్టరీని సీజ్ చేస్తున్న అధికారులు



లారీని సీజ్ చేసి పోలీస్ స్టేషన్లో ఉంచిన దృశ్యం




**గోరంట్ల డిసెంబర్ 8 ప్రభాత వార్త.**

ప్రజల అమాయకత్వాన్ని క్యాష్ చేసుకోవాలన్న స్వార్థంతో ఎక్కడో ఇతర జిల్లాలలో ఉన్న లైసెన్సులను ఈ ప్రాంతంలో ఉన్నట్లుగా ఇక్కడ ఓ పరిశ్రమను స్థాపించి కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలకు అక్రమ రవాణాచేస్తూ ఇటు ప్రభుత్వాన్ని అటు ప్రజలను మోసగిస్తూ కోట్లు గడిస్తున్న ఓ అక్రమ వ్యాపారం ఆలస్యంగా వెలుగు చూసింది. ఇలాంటిదే గోరంట్ల మండలంలోని బూదిలి పంచాయతీ పరిధిలోని గుత్తి వారి పల్లి గ్రామం వద్ద మండల సరిహద్దులో లేపాక్షి సిమెంట్ ఫ్యాక్టరీ పేరుతో గల ఫ్యాక్టరీలో అనేక బ్రాండెడ్ కంపెనీల లేబులతో అక్రమ సిమెంట్ వ్యాపారం జరుగుతున్న సంఘటన పై సోమవారం అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ డి.ఎస్.పి నాగభూషణ సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ గోపాల్ లతో పాటు, జీఎస్టీ అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ నిర్వాహకులు మూకుమ్మడిగా దాడులు జరిపి లైసెన్స్ లేని ఆ ఫ్యాక్టరీని సిజ్ చేసి అల్ట్రాటెక్ పేరుతో రవాణాకు సిద్ధంగా ఉన్న దాదాపు 350 సిమెంట్ బస్తాలను, మినీ లారీని, 88 అల్ట్రాటెక్ పేరుతో గల ఖాళీ సంచులను సీజ్ చేసిన సంఘటన చోటుచేసుకుంది. కర్నూలు జిల్లాలో లేపాక్షి సిమెంట్ పేరుతో ఓ పరిశ్రమ కు లైసెన్సులు ఉన్నాయని అయితే అదే పేరుతో గోరంట్ల మండలంలోని గుత్తి వారి పల్లి గ్రామం వద్ద మరో అనధికార పరిశ్రమ ను నెలకొల్పి అక్కడికి పొడి సిమెంట్ ని తీసుకొచ్చి నిల్వచేసి మార్కెట్లో డిమాండ్ ను బట్టి వారికి వచ్చే ఆర్డర్ ను బట్టి సిమెంట్ బస్తాలపై ఆ కంపెనీ పేరును ముద్రించి అక్కడ నుంచి సిమెంట్ బస్తాలను లారీలలో లోడ్ చేసి కర్ణాటక తమిళనాడు ప్రాంతాలకు అక్రమ రవాణా చేసి కోట్ల రూపాయల బిజినెస్ చేస్తున్నారనే విషయాలు అధికారుల దాడుల్లో బయటపడినట్లు తెలుస్తోంది. గోరంట్ల మండలంలోని గుత్తి వారి పల్లి వద్ద గత నాలుగు సంవత్సరాలుగా ఈ తంతు జరుగుతున్నట్లు సమాచారం.అయితే మండల కేంద్రానికి ఆ గ్రామం మారుమూల ప్రాంతంలో ఉండడం మండల సరిహద్దులో ఉండడంతో ఆ సిమెంట్ వ్యవహారం బాహ్య ప్రపంచానికి తెలియకుండా పోయిందని చర్చ సాగుతోంది. ఆ అనధికార సిమెంటు ఫ్యాక్టరీలో నిలువచేసిన సిమెంట్ పొడి నీ మార్కెట్లో డిమాండ్ ఉన్న అల్ట్రాటెక్, ఎసిసి, వంటి స్థానిక బ్రాండెడ్ కంపెనీలతోపాటు కర్ణాటక తమిళనాడులో ప్రఖ్యాతిగాంచిన కంపెనీల పేరుతో ముద్రించిన ఖాళీ సంచులు సైతం అధికారులు సీజ్ చేసినట్లు సమాచారం. సోమవారం ఆ ఫ్యాక్టరీ పై అధికారులు దాడులు జరిపి ఫ్యాక్టరీ తో పాటు ఒక మినీ లారీ, సిమెంటును సీ చేసి పట్టుబడిన లారీని స్థానిక పోలీస్ స్టేషన్లో భద్రపరిచారు.

# పది ఫలితాలపై ప్రత్యేక దృష్టి...!

- 6వ తేదీ నుండి మొదలైన వంద రోజుల యాక్షన్ ప్లాన్
- జిల్లా, మండల స్థాయి అధికారులకు పాఠశాలల పర్యవేక్షణ బాధ్యతలు
- జిల్లా స్థాయిలో మానిటరింగ్ కమిటీ కూడా ఏర్పాటు



**అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త**

గత విద్యా సంవత్సరం పదో తరగతి ఫలితాల ఉత్తీర్ణత శాతం కంటే ఈసారి వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి విద్యాశాఖ ప్రత్యేక దృష్టి పెట్టింది. వంద రోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేస్తూ అది సక్రమంగా అమలు అవుతుందా..? లేదా..? అని పర్యవేక్షణ చేయడానికి జిల్లా, మండల స్థాయి అధికారులకు బాధ్యతలు అప్పగిస్తున్నారు. అంతేకాకుండా జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అనంతపురం జిల్లాలో ప్రభుత్వ, జిల్లా పరిషత్తు, ఎయిడెడ్, మోడల్ స్కూల్స్, కేజీబీవీ, అన్ని వెల్ఫేర్ స్కూల్స్ దాదాపు 350 ఉన్నాయి. అందులో ఈ ఏడాది ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 33051 మంది పదో తరగతి విద్యార్థులు చదువుతున్నాము. గత విద్యా సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో 70.17 ఉత్తీర్ణత శాతం వచ్చింది. రాష్ట్రంలో జిల్లాకు 23వ స్థానం దక్కింది.

**పదో తరగతి పరీక్షల షెడ్యూల్ :**

ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి ఈ ఏడాది మార్చి 16వ తేదీ నుండి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు పదో తరగతి పరీక్షలను నిర్వహిస్తున్నట్లు ఇటీవల విద్యాశాఖ పరీక్షల విభాగం షెడ్యూల్ ను విడుదల చేసింది. ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:45 గంటల వరకు పరీక్షలు జరుగనున్నాయి. పదో తరగతి పరీక్షలకు సంబంధించిన ఫీజు చెల్లించడానికి ఈ నెల 9వ తేదీ వరకు గడువు ఉంది. అపరాధ రుసుంతో ఈనెల 18వ తేదీ వరకు గడువు ఉంది.

**ఉత్తీర్ణత శాతం పెంపుకు ప్రత్యేక దృష్టి :**

గత విద్యా సంవత్సరం కంటే ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి విద్యాశాఖ ప్రత్యేక దృష్టి పెట్టింది. జిల్లా విద్యాశాఖ డిసిఈబి ఆధ్వర్యంలో వందరోజుల యాక్షన్ ప్లాన్ను తయారు చేసింది. ఆ యాక్షన్ ప్లాన్ ఈనెల 6వ తేదీ నుండి ప్రారంభమైంది. ఈ యాక్షన్ ప్లాన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో సక్రమంగా అమలు అవుతుందా? లేదా? అని పర్యవేక్షణ చేయడానికి జిల్లా స్థాయి అధికారులకు, మండల స్థాయి అధికారులకు ఒక్కొక్క పాఠశాల చొప్పున పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించాలని విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. అందుకు సంబంధించిన లింకును కూడా ఎంఈఓలకు పంపించడం జరిగింది. అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులకు పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించిన తర్వాత మిగిలిన పాఠశాలలను ఆయా మండల ఎంఈఓలు అదే మండల స్థాయి అధికారులను అడిగి పర్యవేక్షణ బాధ్యతలు ఒకటి రెండు రోజుల్లో అప్పగించనున్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమకు అప్పగించిన పాఠశాలలను వారానికి రెండుసార్లు పర్యవేక్షణ చేసి వందరోజుల యాక్షన్ ప్లాన్ ఏవిధంగా అమలు అవుతుందో అని ఆరా తీయాల్సి ఉంది. అంతేకాకుండా జిల్లా స్థాయిలో కూడా పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ విధంగా పదో తరగతి పరీక్షల ఫలితాల ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి విద్యాశాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది.

**ప్రత్యేక దృష్టి పెట్టాం : డీఈఓ ఎం.ప్రసాద్ బాబు**

జిల్లాలో ప్రైవేట్ మినహా అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాము. గతం కంటే ఈసారి ఉత్తీర్ణత శాతం పెంచడానికి వందరోజుల యాక్షన్ ప్లాన్ను ఈనెల 6 నుండి అమలు చేస్తున్నాం. దీనిని పర్యవేక్షణ చేయడానికి విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా, మండల స్థాయి అధికారులకు ఒక్కొక్క పాఠశాల బాధ్యతలు అప్పగిస్తున్నాము. జిల్లాస్థాయి పర్యవేక్షణ కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

## ఎలగలవంకను ప్రత్యేక పంచాయితీ చేయాలి

### - కలెక్టర్‌ను కోరిన గ్రామస్తులు

బెలుగుప్ప, డిసెంబర్ 8 ప్రభాతవార్త



గ్రామస్తులంతా అర్జీ ఇస్తున్న దృశ్యం

బెలుగుప్ప మండల పరిధిలో ఎలగల వంక గ్రామాన్ని ప్రత్యేక పంచాయితీ చేయాలని ఆ గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌కి అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామస్తులు మాట్లాడుతూ.. ఈ ఎలగలవంక గ్రామం నర్సాపురం పంచాయితీలో ఉంది, ఈ ఎలగలవంక గ్రామం నుంచి నర్సాపురంకు 5 కిలోమీటర్‌దూరంలోఉంది కావున పోలింగ్‌బూతులు 206,207 ఎలగల వంక గ్రామంలోఉన్నాయి, రహదారులు కూడా మూడు లింకులతో రహదారి సైతం ఉంది, ఓటర్లు 1369 మంది ఉన్నట్లు తెలిపారు. మా గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల కూడా ఉంది, నర్సపురం పంచాయితీకి వెళ్లాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, మావేదనను గుర్తించి వెంటనే ప్రత్యేకపంచాయితీగా ఏర్పాటుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచు నాగమణి, తిమ్మరాజు, మారుతి, వెంకటేషులు, శ్రీనివాసులు, ఈశ్వరప్ప, రామ్మూర్తి, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఖైరేవులో సమస్యలు ఫుల్ అధికారులు నిల్

### ప్రభుత్వ ఆశయాలను నీరుగారుస్తున్న సచివాలయ ఉద్యోగులు

### 12గంటలకే మూత పడిన సచివాలయం తలుపులు

### సమస్యలు తీరేదెన్నడని గ్రామస్థుల ఆవేదన

శెట్టూరు, డిసెంబర్ 08 ప్రబతవార్త




మూత పడిన గ్రామ సచివాలయం

ప్రజల సమస్యలు తీర్చాలని గ్రామాల్లోనేప్రభుత్వ కార్యాలయాలను నిర్మించి గ్రామసచివాలయాలపేరుతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ అధికారులను సైతం గ్రామీణ ప్రాంతాలలో జీవిస్తున్న ప్రజల మధ్య ఉంటే సమస్యలు కూడా త్వరగా పరిష్కరించవచ్చుననే ఉద్దేశ్యంతోప్రభుత్వం అహర్నిశలు ప్రజా ప్రయోజనాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది.ప్రభుత్వ పథకాలకు అర్హులు కావాలన్న సచివాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలి అలాగే రైతులు తమ అవసరాల కోసం1తీ అడంగలు స్కెచ్ఇతరత్రా భూ వివరాలు కోసం సచివలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసి అలసిపోతున్నారు అనడానికి నిదర్శనం మండల పరిధిలో ఉన్న ఖైరేవు గ్రామంలో గ్రామ సచివాలయం1లో కనీసం ఒక్కరంటే ఒక్కరుకూడా లేకపోవటం చాలాదారుణం సోమవారం12:00గంటలకే సచివాలయం తలుపులకు తాళాలు వేసేసారని ఆగ్రామనికి చెందిన ప్రజలు రైతులువాపోయారు. రోజు ఇదే తంతు నడుస్తుందని సమయానికి అధికారులు అందుబాటులో లేకపోతే ఎవరివద్దకు వెళ్లి మాసమస్యలు పరిష్కరించుకోవాలని ఆగ్రామ ప్రజలు మండిపడ్డారు. ఇప్పటికైనా మండలస్థాయి అధికారులు సచివాలయ అధికారులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ప్రజలు కోరారు.ఎంపీడీఓ జిలాన్ భాష వివరణ ఇలా..... సిబ్బంది కొరత వాస్తవమేనని ప్రస్తుతం ఖైరేవు గ్రామ సచివాలయం1లో ఉన్నది నలుగురు మాత్రమే అందులో సోమవారం సర్వేయర్,ఇంజనీర్ అసిస్టెంట్లకు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారని ఒకరు సెలవులో ఉన్నారని మరొకరు ఇంచార్జ్ గా ఉన్నారన్నారు.ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## ఈనెల 12న విగ్రహావిష్కరణకు తరలిరండి కాపు రామచంద్రారెడ్డి

బ్రహ్మసముద్రం డిసెంబర్ 8 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న కాపు రామచంద్రారెడ్డి

ఈనెల 12న అనంతపురంలో అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమం కు మండల వ్యాప్తంగా ఉన్న బిజెపి నాయకులు కూటమి ప్రభుత్వ నాయకులు పెద్ద ఎత్తున తరలిన రావాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి కాపు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు మండల కేంద్రంలోని భైరవాణి తిప్ప సహకార బ్యాంకు ఆవరణంలో బిజెపి మండల అధ్యక్షుడు గుడిసె పాతన్న ఆధ్వర్యంలో నిర్వహించిన బిజెపి నాయకుల సమావేశంలో కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ బీజేపీకి ఎనలేని సేవలు చేసిన అటల్ బీహార్ వాజ్పేయి విగ్రహాన్ని నెల 12న అనంతపురంలో ఆవిష్కరించనున్న సందర్భంగా ఆయన బిజెపికి చేసిన సేవలను కొని ఆడారు బిజెపి ఆవిర్భావంలో అనేక ఆటంకాలు కలిగిన వెనకడుగు వేయకుండా అటల్ బిహారీ వాజ్పేయి బిజెపికి చేసిన సేవలను మండల బిజెపి నాయకులకు వివరించారు. మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ బిజెపి కార్యకర్తలను తయారుచేసి విగ్రహావిష్కరణకు తరలి రావాలని తెలిపారు ఈనెల 11న ధర్మవరం నుండి అటల్ బిహారీ సుపరిపాలన సందర్శన యాత్ర మొదలై 12వ తేదీన అనంతపురంలో విగ్రహావిష్కరణ జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు. జిల్లా ఉపాధ్యక్షుడు ముప్పూరి దేవరాజు. జిల్లా ఉపాధ్యక్షుడు కురుబ ఆదినారాయణ. తిప్పేస్వామి చిత్తయ్య రవి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర హక్కులపై పెత్తనం చెలాయిస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరుపై కూటమి ప్రభుత్వం స్పందించాలి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి మల్లికార్జున

రాయదుర్గం రూరల్ డిసెంబర్ 8 ప్రభాతవార్త



మీడియాతో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బోయ మల్లికార్జున

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలని, అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల హక్కులలో సైతం చొరవ తీసుకొని రాష్ట్రాల యొక్క హక్కులను హరించే విధంగా వ్యవహరించడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. సోమవారం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్రాల హక్కులను హరించి వేస్తూ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉన్నటువంటి రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనేటటువంటి విద్యుత్, విత్తన బిల్లులను తీసుకురావడానికి సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని అన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం విద్యుత్ రాష్ట్రాల జాబితాలో ఉన్నదని అలాంటిది రాష్ట్ర పరిధిలో ఉన్నటువంటి అంశంపై కూడా కేంద్ర ప్రభుత్వం పెత్తనం చెలాయించడం ఎంత మేరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ బిల్లులు గనుక అమలయితే విద్యుత్ బిల్లు 2025 ప్రకారం దేశవ్యాప్తంగా ఇప్పటివరకు ప్రభుత్వ రంగంలో ఉన్నటువంటి అన్ని విద్యుత్ పంపిణి సంస్థలు ప్రైవేటుపరం అవుతాయని, దీనివల్ల దేశవ్యాప్తంగా రైతులకు అందుతున్నటువంటి ఉచిత విద్యుత్ రాబోవు రోజుల్లో రైతులకు అందనటువంటి పరిస్థితులు ఏర్పడతాయని దీనివల్ల రైతంగం తీవ్రమైనటువంటి సమస్యలను ఎదుర్కొంటారని అన్నారు. అదేవిధంగా మరొక్క బిల్లు అయినటువంటి విత్తన బిల్లు 2025 పూర్తిగా ప్రైవేట్ కార్పొరేట్ విత్తన కంపెనీల ప్రయోజనాల కొరకే ఉపయోగపడుతుందని అన్నారు. స్వదేశీ విదేశీ విత్తన కంపెనీల యొక్క లాభాలు వాటి రక్షణ కొరకు మాత్రమే ఈ బిల్లు ఉపయోగపడుతుందని, అదేవిధంగా నకిలీ విత్తనాలు కల్తీ విత్తనాలు వల్ల పంటలు దెబ్బతిన రైతులకు ఎలా ఉంటే పరిహారం చెల్లించే బాధ్యత ఇకమీదట ఏ విత్తన కంపెనీలకు ఉండదని దీనివల్ల రైతంగం తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల్లో హక్కులను హరిస్తూ, రాష్ట్రంలోని రైతులు ప్రజలకు ఇబ్బందులకు గురి చేసేటటువంటి విధానాలకు వ్యతిరేకంగా రైతులు ప్రజలందరూ ముఖ్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## ప్రజల సమస్యలను అధికారులు పరిష్కరించాలి

### ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



ప్రజా సమస్యలపై వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :
ప్రజలు తమ సమస్యలతో వస్తే వాటిని అధికారులు వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. సోమవా రం ప్రజావేదికలో పలు కాలనీలకు చెందిన మహిళలు తమ సమస్యలను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు దృష్టికి తీసుకువ చ్చారు. (నార్తు) ఉన్నత పాఠశాల సమీపంలో కాలనీకి రోడ్డు లేక ఇబ్బంది పడుతున్నామని, బలిజ కల్యాణమంటపం వెనుక విద్యుత్ లైను లేక ఇబ్బంది పడుతున్నామని మహిళలువిన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత విద్యుత్ స్పందించిన ఎమ్మెల్యేశాఖ ఏఈకి ఫోన్ చేసి బలిజ కల్యాణమంటపం వెనుక కాలనీకి విద్యుత్ సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే విద్యుత్ వైర్లు లాగి, అవసరం ఉంటే ఒక ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. సమస్య వివరించిన వెంటనే చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన గృహప్రవేశం లో పాల్గొన్న వైసీపీ సమన్వయకర్త మెట్టు

కనేకల్లు డిసెంబర్ 08 ప్రభాతవార్త

కణేకల్ మండల పరిధిలోని అంబాపురం గ్రామ వాస్తవ్యులు, వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,బసవరాజు ఆహ్వానం మేరకు నేడు అంబాపురం గ్రామంలో వారు నిర్వహించిన, నూతన గృహప్రవేశం లో ఏర్పాటు చేసిన శ్రీ సత్యనారాయణ స్వామి పూజలో రాయదుర్గం నియోజకవర్గం వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి సోమవారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో స్థానికులు మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మనంద రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మారేన్న మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి హల్లి నాగరాజు చంద్రశేఖర్ రెడ్డి నాయకులు, సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు చుక్కలతో...పోలియో దూరం




అధికారులు మాట్లాడుతున్న దృశ్యం.

గుత్తి, డిసెంబర్ 8 ప్రభాతవార్త

అంకిత భావంతో సిబ్బంది తమ విధులు నిర్వహించి, చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేసి పోలియో వ్యాధి నుండి చిన్నారులను సంరక్షించాలని డాక్టర్లు ప్రవీణ్ కుమార్, అమర్నాథ్, ఆయేషా, రమ్యలు పేర్కొన్నారు. స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సిబ్బందికి సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 21 నుండి జరగబోయే పల్స్‌పోలియో చుక్కల కార్యక్రమంలో భాగంగా ఇంటింటా సర్వే నిర్వహించాలన్నారు. ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు ఖచ్చితంగా పోలియో చుక్కలు వేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడి టీచర్లు, హెల్త్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## గణిత టీచర్ సస్పెన్షన్..

కొత్తచెరువు డిసెంబర్ 8 ప్రభాతవార్త

పాఠశాలలోని ఓ విద్యార్థి పట్ల గణిత ఉపాధ్యాయుడు అసభ్యంగా ప్రవర్తించాడని స్థానిక వాట్సాప్ గ్రూపులో రావడంతో హెచ్‌ఎం రాందాస్ ఎంఈఓ లు యం మిస్ భాస్కర్ , కే నరసింహమూర్తి లు విచారించి డీఈఓ జీ కృష్ణప్ప కి ఫిర్యాదు చేయడంతో వెంటనే ఆఉపాధ్యాయులు నీ సస్పెన్షన్ చేసినట్లు తెలిపారు.శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర మండలం హెరే సముద్రం జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఒగణిత ఉపాధ్యాయుడు అదేపాఠశాలకుచెందిన ఓవిద్యార్థి పట్ల అసభ్యంగా ప్రవర్తించారు బాలిక ఉపాధ్యాయుడు ప్రవర్తించిన తీరు ను స్థానిక వాట్సాప్ గ్రూపులో షేర్ చేయడం జరిగింది విద్యార్థి, వారి తల్లిదండ్రులు బంధువులు ఫిర్యాదు మేరకు ప్రధానోపాధ్యాయులు రాందాసు సిడిపిఓ లు గణిత ఉపాధ్యాయుడు ఇంటికి వెళ్లి వారు చేసిన ఫిర్యాదు మేరకు నివేదిక పంపించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ తెలిపారు డీఈవో ఆ ఉపాధ్యాయుడిని వెంటనే సస్పెన్షన్ ఎత్తివేత జరిగిందని తెలిపారు.

## రూ.15 లక్షలతో నూతన షెడ్డు నిర్మాణానికి భూమిపూజ



నూతన షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

గుంతకల్లు, డిసెంబర్ 8 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పారిశుద్ధ్య వాహనాల పార్కింగ్ కోసం పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో దాదాపు 15 లక్షలతో నూతన షెడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే సోదరుడు, మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల మరమ్మతుల కోసం షెడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వాహనాలకు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేసే విధంగా ఒక మెకానిక్‌ను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. పట్టణ పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచే కార్యక్రమంలో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఇదిలా ఉండగా గతంలో మరమ్మతుల కోసం వెళ్ళిన వాహనాలు నెలల తరబడి షెడ్డుకే పరిమితం అయ్యేవి. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ భవాని, మున్సిపల్ కమీషనర్ నయామ్ అహమ్మద్, అసిస్టెంట్ కమీషనర్ లక్ష్మీదేవి, ఎంఈ ఇంతియాజ్‌అలీ, నాయకులు రామన్నచౌదరి, తలారి మస్తానప్ప, ఫజులు, గుజరి మహమ్మద్‌ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

## అఖండకు అడ్డంకులు తొలగాలి

### 101 టెంకాయలు కొట్టిన ఫ్యాన్స్

హిందూపురం డిసెంబర్ 8 ప్రభాతవార్త



టెంకాయలు కొడుతున్న దృశ్యం

స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ2 సినిమా విడుదల అర్థాంతరంగా నిలిచి పోయిన క్రమంలో ఫ్యాన్స్ తీవ్ర ఆవేదనకు గురైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో హిందూపురం ఎన్.బి.కె ఫ్యాన్స్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక బసవనపల్లి శివాలయం లో 101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సినిమా విడుదలకు ఉన్న అడ్డంకులు తొలగిపోయేలా దేవుడు ఆశీర్వదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నంబూరి సతీష్, హెచ్ ఎన్ రాము, బండారు బాలాజీ మొదలగు వారు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎస్టీల సంక్షేమానికి కృషి చేస్తా

హిందూపురం టౌన్ డిసెంబర్ 8 ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లాలో ఎస్టీల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని భారతీయ జనతాపార్టీ ఎస్టీమోర్చా జిల్లాఅధ్యక్షులు అర్జున్‌నాయక్ పేర్కొన్నారు. ఇటీవల బీజేపీలో వివిధ అనుబంధ విభాగాలకు కమిటీలను అధిష్టానం ప్రకటించగా పట్టణానికి చెందిన అర్జున్ కు ఈ పదవి వరించింది. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి అధికారంలో ఉన్నందు న అభివృద్ధి పథంలో రాష్ట్రం ముందుకు వెళుతుందని ఇదే సమయంలో ప్రభుత్వం నుంచి ఎస్టీలకు లభించే సంక్షేమాలను మరింత చేరువ చేసేందుకు పనిచేస్తానన్నారు.

## కొండ్రెడ్డిపల్లిలో రూ.5 లక్షలతో సిమెంట్ రోడ్డుకు భూమిపూజ

### - పనులు ప్రారంభించిన...మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, నిమ్మల శ్రీధర్ - తెలుగు యువత మండల అధ్యక్షులు అచ్యుత్‌నాయుడు అల్పాహారం ఏర్పాటు

గోరంట్ల, డిసెంబర్ 8 ప్రభాతవార్త



భూమిపూజ కార్యక్రమంలో టిడిపి నాయకులు

మండలంలోని ఎగువగంగంపల్లి పంచాయతీ పరిధి లోని కొండ్రెడ్డిపల్లి లోని బిసి కాలనీ లో మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు సోమవారం టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి చేతుల మీదుగా సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల టిడిపి నాయకులు రోడ్డు కాంట్రాక్టర్ నిమ్మల శ్రీధర్‌తో పాటు ఫైవ్ మాన్ కమిటీ మెంబర్ మాజీ సర్పంచు కమ్మవారిపల్లి సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచు జీనం నరేష్, అచ్యుత్‌నాయుడు తదితరులు ఈ భూమి పూజ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా కొండ్రెడ్డిపల్లి గ్రామంలోని బిసి కాలనీలో ఎన్ఆర్‌జిఎస్ కింద మంజూరైన 5 లక్షల రూపాయల నిధులతో సిమెంటు రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ శ్రేణులకు ప్రజలకు తెలుగు యువత మండల అధ్యక్షులు అచ్యుత్‌నాయుడు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ పూల గంగాధర్, టిడిపి నాయకులు రుద్రప్రకాష్, మంచాల చంద్రశేఖర్, కురుబ మహేంద్ర, కురుబ మల్లికార్జున, సుబహాన్, బిజెపి శంకర, తదితరులు పాల్గొన్నారు.

## థాంక్యూ ఎమ్మెల్యే సార్

కుందుర్పి, డిసెంబర్ 8, ప్రభాతవార్త



ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్న కళాశాల విద్యార్థులు, సిబ్బంది

కుందుర్పి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని గతంలో కళాశాల విద్యార్థులు ఎమ్మెల్యే సురేంద్ర బాబు ను కోరారు. దీంతో కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ లేక పరీక్షా సమయంలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే కొద్దిరోజుల క్రితం కుందుర్పి జరిగిన మెగా పీటిఎం సందర్భంగా ఎస్ ఆర్ సి ట్రస్ట్ ఆధ్వర్యంలో లక్షలాది రూపాయలు వెచ్చించి కళాశాలలో నూతన కంప్యూటర్ ల్యాబ్ ను ఎమ్మెల్యేఅమిలినేని సురేంద్రబాబు ప్రారంభించారు. ఈసందర్భంగా కళాశాల విద్యార్థులు, సిబ్బంది సోమవారం థాంక్యూ ఎమ్మెల్యే సార్ అంటూ కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులకు ఎమ్మెల్యే అండగా నిలవడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రముఖ సినీ నటుడిని సన్మానించిన రాష్ట్ర కన్వీనర్

రొళ్ల, డిసెంబర్ 8 ప్రభాత వార్త:



సినీ నటుడు సాయికుమార్‌ను సన్మానించిన దృశ్యం

ప్రముఖ సినీ నటుడు సాయికుమార్ కు టిడిపి రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా సాధికార సమితి కన్వీనర్ పాండురంగప్ప స్వాగతం పలికి అభినందించారు. సోమవారం మడకశిరలో జరిగిన క్రికెట్ టోర్నమెంటులో దేశానికి కీర్తి ప్రతిష్ట తెచ్చి పెట్టిన దీపికకు స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండు మాల తిప్పేస్వామి సారథ్యంలో మడకశిర పట్టణంలో సన్మాన సభ నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమంలో సినీ నటుడు ప్రముఖ హీరో సాయికుమార్ విచ్చేసిన సందర్భంగా ఆయనకు ప్రారంభంలో రాష్ట్ర కన్వీనర్ పాండురంగప్ప ఘనస్వాగతం పలికి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## మండల స్పెషల్ ఆఫీసర్ గా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ.

### మండల అధికారులతో సమీక్ష



మాట్లాడుతున్న మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్

కనగానపల్లి డిసెంబర్ 8 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు సోమవారం మండల స్పెషల్ ఆఫీసర్ గా శ్రీనివాస్ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈయన సత్యసాయి జిల్లా డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ గా పనిచేస్తున్నారు. ఈయనకు అదనపు బాధ్యతలుగా మండల స్పెషల్ ఆఫీసర్ గా నియమించారు. ఈయన ఎంపీడీవో అనిల్ కుమార్ అధ్యక్షతన మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ముఖ్యంగా వచ్చే వేసవి కాలంలో మండలంలో తాగినీటి సమస్య లేకుండా చూడాలని గ్రామాల్లో విద్యుత్ సమస్యలు, ఉపాధి పనులపై తదితర విషయాలపై మండల అధికారులు ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల జిఎస్డబ్ల్యూఎస్ అధికారి టీ. రంగ మన్నార్, ఎంపీడీవో కార్యాలయ ఏవో కే.టీ. శ్రీధర్ శర్మ, ఎంఈఓ లు అరుణమ్మ, శ్రీదేవి, మండల అగ్రికల్చర్ ఏవో మాధురి, పంచాయతీ కార్యదర్శులు సుధాకర్ రెడ్డి, జయచంద్ర, కరుణాకర్, విశ్వనాథ్, రమణ, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ వసతి గృహంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే

### విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడిన కలెక్టర్, ఎమ్మెల్యే



భోజనం నాణ్యతను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్.

మడకశిర టౌన్ , డిసెంబరు 8: ప్రభాతవార్త



విద్యార్థులతో ముచ్చటిస్తున్న కలెక్టర్ శ్యామ్ ప్రసాద్,ఎమ్మెల్యే రాజు

సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ సోమవారం రాత్రి మడకశిరలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ (కేజీబీవీ) వసతి గృహాన్ని స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి భోజనం, చదువు, భద్రత సంబంధిత అంశాలను వారు తెలుసుకున్నారు. విద్యార్థులు చదువుతున్న తరగతి గదులు, వసతి గృహాలు, కిచెన్, స్టోర్ రూమ్, పరిశుభ్రత వంటి అంశాలను కలెక్టర్ పూర్తిగా పరిశీలించారు. భోజనం నాణ్యతను తనిఖీ చేయడానికి విద్యార్థులతో కలిసి కలెక్టరు, ఎమ్మెల్యే అక్కడే కూర్చుని విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థుల సందేహాలు, అవసరాలను ఓపికగా విని వెంటనే పరిష్కార చర్యలు తీసుకునేందుకు సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టరు ఆత్మీయంగా మాట్లాడారు. వారి రోజువారీ కార్యక్రమాలు, చదువు, ఆటలు, ఆరోగ్యంపై ప్రశ్నలు అడిగి, ఏవైనా ఇబ్బందులు ఉంటే నేరుగా తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో లభ్యమయ్యే సదుపాయాల మెరుగుదలపై సూచనలు చేసి, పరిశుభ్రత–భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పీఏబీఆర్ నుండి 3 స్పిల్‌వే గేట్ల ద్వారా 620 క్యూసెక్కుల నీరు విడుదల..!

### -డ్యాంలో నీటిమట్టం 5.214 టీఎంసీలకు చేరడంతో అధికారుల నిర్ణయం

ఉరవకొండ, డిసెంబరు 8 ప్రభాతవార్త



పీఏబీఆర్ నుండి 3 స్పిల్‌వే గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు సాగు, తాగునీటిని అందిస్తున్న డాక్టర్ కె.ఎస్.పెన్న హోబిళం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (పీఏబీఆర్) నుండి సోమవారం అధికారులు మిడ్ పెన్నార్ రిజర్వాయర్‌కు (ఎంపీఆర్) మూడు స్పిల్‌వే గేట్లు ఎత్తి 620 క్యూసెక్కులు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా డ్యాం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.వెంకటరమణ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ముత్యాలప్ప, గంగమ్మ, లక్ష్మిదేవి, రేణుక మాట్లాడుతూ పీఏబీఆర్ డ్యాం పూర్తి నీటి సామర్థ్యం 11.100 టీఎంసీలు (443.000 మీటర్లు) కాగా ప్రస్తుతం డ్యాంలో 5.214 టీఎంసీలు (435.500 మీటర్లు) నీరు నిల్వ ఉందన్నారు. దీంతో డ్యాం భద్రత దృష్ట్యా 2, 4, 7 స్పిల్‌వే గేట్లను ఎత్తి నీటిని దిగువన ఎంపీఆర్‌కు విడుదల చేస్తున్నామన్నారు. ప్రస్తుతం డ్యాంలోకి 730 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో కొనసాగుతోందని హెచ్ఎల్‌సీ నుండి మోపిడి లింక్ ఛానల్ ద్వారా తుంగభద్ర జలాలు 160 క్యూసెక్కులు, హంద్రీనీవా కాలువ ద్వారా జీడిపల్లి జలాశయం నుండి కృష్ణా జలాలు 570 క్యూసెక్కులు చేరుతున్నాయన్నారు. డ్యాం నుండి కుడి కాలువ 20 క్యూసెక్కులు, ఎంపీఆర్‌కు 770 క్యూసెక్కులు, స్పిల్‌వే ద్వారా 620 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తికు 110 క్యూసెక్కులు, తాగునీటి అవసరాలకు 55 క్యూసెక్కులు, గ్యాలరీ/ఎవబరేటింగ్ లాస్ 25 క్యూసెక్కులు తదితరాలు కలిపి 1,600 క్యూసెక్కులు అవుట్‌ఫ్లో కొనసాగుతోందని వారు వివరించారు.

## పల్స్ పోలియో గోడపత్రికల ఆవిష్కరణ

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము) డిసెంబర్ 8 ప్రభాతవార్త:




పల్స్ పోలియో గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

సున్న నుండి ఐదు సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు డిసెంబర్ 21న జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకై ప్రజల్లో అవగాహన కలిగించే నిమిత్తం సిద్ధం చేసిన గోడపత్రిక లను సోమవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అధ్యక్షత వహించారు.ఆయనతో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్. ఫై రోజా బేగం, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. కే. సురేష్ బాబు,డీఆర్డీఏ పీడి నరసయ్య,జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమం 100 శాతం విజయవంతం కావడమే లక్ష్యమని పేర్కొన్నారు. సంబంధిత అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, జిల్లాలోని ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయాలని ఆదేశించారు. డిసెంబర్ 21న బూత్‌లలో చుక్కలు వేయడమే కాకుండా, 22 23 తేదీలలో గృహ దర్శనాలు నిర్వహించి ఏవైనా కారణాల రీత్యా చుక్కలు మిస్సైన పిల్లలకు కూడా అందించాలని సూచించారు. అలాగే హైరిస్క్ ప్రాంతాలను మొబైల్ బృందాలు తప్పనిసరిగా సందర్శించి అక్కడున్న పిల్లలందరికీ పోలియో చుక్కలు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ఫాస్టర్స్ సర్వ సభ్య సమావేశం


సమావేశంలో మాట్లాడతున్న ఫాస్టర్స్


కేక్ కట్ చేస్తున్న ఫాస్టర్స్

అనంతపురం, డిసెంబర్ 8 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ సర్వసభ్య సమావేశం సోమవారం ఉదయం 10 గంటలకు సిలోయం ఏజి చర్చ్‌లో నిర్వహించారు. అందులో భాగంగా సపోజ్ క్రిస్మస్ కార్యక్రమం నిర్వహించి కేక్ కట్ చేసి యేసు క్రీస్తు జన్మ విధానము ఆయన మానవాళి రక్షణ కోసం చేసిన కార్యాలను జ్ఞాపకం చేసుకోని ప్రభువుని స్తుతించారు. ఈ కార్యక్రమానికి ఫెలోషిప్ హానరబుల్ ప్రెసిడెంట్ రెవ.యం. తిమోతిరావు పాల్గొని వాక్యసందేశం అందించారు. ఫెలోషిప్ ప్రెసిడెంట్ యెషయా, వైస్ ప్రెసిడెంట్ సి.అనిల్ కుమార్ సెక్రటరీ, పాస్టర్ వరప్రసాద్, పాస్టర్ కురియన్ డానియల్ సలహాదారులు. రెవ నెహెమ్యా నాయక్, రెవ పసచార్, రెవ ప్రతాప్ కుమార్ పాస్టర్ ఆడమ్, పాస్టర్ కొండయ్య, పాస్టర్ డేవిడ్ రాజు, పాస్టర్ జీవరత్నం, పాస్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాల నుంచి పాస్టర్స్ వారి కుటుంబాలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమా నికి వచ్చినటువంటి పాస్టర్స్‌కు బహుమతులు అందజేశారు.

### 10న న్యాయ శాస్త్ర విభాగంలో "రాజ్యాంగం" పై సదస్సు

అనంతపురం, డిసెంబర్ 8 ప్రభాతవార్త బ్యూరో

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 10న శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని న్యాయ శాస్త్ర విభాగం నందు "భారత రాజ్యాంగాన్ని అర్థం చేసుకుందాం-కాపాడుకుందాం" అనే అంశంపై సదస్సును నిర్వహిస్తున్నట్లు జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు తెలియజేశారు. ఉదయం 10:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ, జెవివి రాష్ట్ర గౌరవ సలహాదారు డాక్టర్ ఎం.గేయానంద్, ప్రధాన వక్తగా మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు, విశ్రాంత అధ్యాపకులు ఎ.చంద్రశేఖర్‌లు హాజరవుతారని అన్నారు. ప్రస్తుత తరం విద్యార్థులలో రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈ సదస్సును నిర్వహిస్తున్నామని, అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం కూడా అదే రోజు అని ఆయన తెలిపారు. కావున వర్సిటీలోని విద్యార్థిని, విద్యార్థులు అధ్యాపకులు, ఉద్యోగులు పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

### రస్తా సమస్య పరిష్కరించిన మండల అధికారులు

నంబులపూలకుంట, డిసెంబర్ 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని తూర్పు నడింపల్లి రగామంలో ఏళ్ల తరబడి ఉన్న రస్తా సమస్యను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు అందడంతో ఎమ్మెల్యే అధికారులు రాస్తా సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. వెంటనే మండల అధికారులు గ్రామానికి వెళ్ళి గ్రామస్తులతో మాట్లాడి రోడ్డు సమస్య పరిష్కరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు దేంద్ర నాయక్, ఎంపిడిఒ పార్థసారధి, డిప్యూటీ ఎంపిడిఒ మాఢవరెడ్డి, ఎస్పెవలి బాషా, మాజీ జడ్పిటిసి పౌల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, బుజ్జి, గ్రామ ప్రజలు ఉన్నారు.

### న్యూ శ్రీనివాస్, ఉమా గోడౌన్ లకు షాకాజ్ నోటీసులు జారీ - ఏ డి ఏ జి ఎం అల్తాఫ్ అలీ ఖాన్.

అనంతపురం రూరల్, డిసెంబర్ 08 ప్రభాతవార్త: గత నెల 20 వ తేదీన అనంతపురం లో గుత్తి సహాయ వ్యవసాయ సంచాలకులు మరియు మండలం వ్యవసాయ అధికారి వెంకట కుమార్ సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల లో రుద్రంపేట లోని న్యూ శ్రీనివాస ఫర్టిలైజర్స్ దుకాణంలో మూడు టన్నుల ఎరువులు మరియు గుత్తి రోడ్డు లో ని ఉమా గోదాము లో ని


ఎరువుల దుకాణంలో తనిఖీలు చేస్తున్న అధికారులు

ఫార్మ్ మాట్రిక్స్ వారి దుకాణం లో 220 లీటర్ల ఎరువులకు చెందిన ఎటువంటి ఖిఖి ఫార్మ్ లు లేవని అమ్మకం నిలుపుదల చేయడం అయినది అని ఈ నెల 3వ తారీఖున మండలం వ్యవసాయ అధికారి వారు నివేదికను సహాయ వ్యవసాయ సంచాలకులు అనంతపురం వారికి నివేదికను సమర్పించడం అయినది, దీని పైన సహాయ వ్యవసాయ సంచాలకులు అనంతపురం జి ఎం ఆల్తాఫ్ అలీ ఖాన్ అనంతపురం రుద్రంపేట లోని న్యూ శ్రీనివాస ఫర్టిలైజర్స్ దుకాణం వారికి మరియు గుత్తి రోడ్డు లో ని ఉమా గోదాము లో ని ఫార్మ్ మాట్రిక్స్ వారి దుకాణం వారికి ని వీరిపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

### ఎరువులు - పురుగుమందుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు

**కిసాన్ అగ్రి క్లినిక్‌లో రూ.2.81 లక్షల విలువైన సరుకు నిలుపుదల**

గార్లదిన్నె డిసెంబర్ 08ప్రభాత వార్త: గుత్తి సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకట రాముడు సోమవారం కల్లూరు మరియు గార్లదిన్నె మండలాల్లోని ఎరువులు, పురుగుమందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యవసాయ శాఖ డైరెక్టర్ గుంటూరు మరియు జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు, ఒక డివిజన్ నుంచి మరో డివిజన్‌కు చెందిన దుకా ణాల తనిఖీ


ఎరువులు, పురుగుమందుల నిల్వలను తనిఖీ చేస్తున్న గుత్తి ఏడిఏ వెంకట రాముడు..

నిమిత్తం ఆయనను అనంతపురం డివిజన్‌కు నియమించారు. ఈ సందర్భంగా తిరుమల ఫెర్టిలైజర్స్, పెన్నోబిలేసు స్వామి ఫెర్టిలైజర్స్, లక్ష్మి నరసింహ ఫెర్టిలైజర్స్, రైతు మిత్ర ట్రేడర్స్, కిసాన్ అగ్రి క్లినిక్ దుకాణాలను ఆయన పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా కిసాన్ అగ్రి క్లినిక్ వద్ద రూ. 2,81,136/ విలువైన సరుకును నిలుపుదల చేశారు. ఈ కార్యక్రమంలో గార్లదిన్నె మండల వ్యవసాయ అధికారి శ్రీ సోమశేఖర్ పాల్గొన్నారు..

### వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ

అమడగూరు. డిసెంబర్ 8 ప్రభాతవార్త

అమడగూరు మండలం వెంకటనారాయణపల్లి క్రాస్ వద్ద ఎస్ఐ సుమతి సోమవారం సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులకు లైసెన్సు, హెల్మెట్, అర్‌సి తప్పనిసరిగా ఉండాలన్నారు. ముఖ్యంగా కర్ణాటక మద్యం సరఫరా చేసినా విక్రయించినా


వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ

చర్యలు తప్పవన్నారు. వాహనదారులు మద్యం సేవించి విచ్చలవిడిగా వాహనాలను నడపరాదన్నారు. మద్యం సేవిం చి వాహనాలు నడిపితే వారిపై కేసు నమోదు చేస్తామన్నారు. ముఖ్యం గా చిన్న పిల్లలకు వారి కుటుంబ పెద్దలు వాహనాలు ఇస్తున్నారని అలాంటి వారి పై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో పోలీస్ సిబ్బంది గంగాధర్, జెబివుల్లా, తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### విశేష అలంకరణలో శ్రీచక్రభీమలింగేశ్వరుడు

పెద్దపప్పూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త

మండలంలోని చిన్నపప్పూరు గ్రామ సమీపంలోని పెన్నానది తీరాన వెల సిన శ్రీచక్రభీమలింగేశ్వరస్వామికి సోమవారం ఉదయం అర్చకులు బాల సుబ్రమణ్యశర్మ పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామి వారిని వివిధ రకాల పూలమాలలతో


శ్రీచక్రభీమ లింగేశ్వరున్ని అలంకరించిన దృశ్యం

ప్రత్యేక ం గా అలంకరించారు. అదేవిధంగా శ్రీఅశ్వత్థ నారాయణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు అశ్వత్థా నికి చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ సుబ్రమణ్యం, సిబ్బంది గుర్రప్ప, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## పీవీకేకే ఐటీలో ఐబీఎం ఆధ్వర్యంలో ఏఐపై సాంకేతిక శిక్షణ

అనంతపురం, డిసెంబర్ 8 ప్రభాతవార్త బ్యూరో

పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అనంతపురంలోని శిక్షణ నియామక విభాగం ఆధ్వర్యంలో ఐబీఎం స్కిల్ బిల్డ్ ప్రోగ్రాం ఆన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్స్ విజయవంతంగా నిర్వహించారు. ఐబిఎం, ఐసిటి అకాడమీ సంయుక్తంగా అమలు చేసిన ఈ కార్యక్రమం విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచడం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్స్ సహా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో పరిశ్రమలకు సిద్ధంగా ఉండేలా చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. కార్యక్రమాన్ని కార్పొరేట్ ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్, ఐసిటి అకాడమీ ఎస్‌పిఒసి బి.వెహిదా పార్వీన్ ప్రారంభించారు. కార్యక్రమం లక్ష్యాలు, ప్రయోజనాలను వివరిస్తూ, పరిశ్రమకు అనుగుణంగా రూపొం దించిన మాడ్యూల్స్ విద్యార్థులకు గ్లోబల్ సర్టిఫికేషన్లతో పాటు అత్యుత్తమ నైపుణ్యాలను అందిస్తాయని ఆమె చెప్పారు. ఈ సందర్భానికి డా.బండి రమేష్‌బాబు హాజరై విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ.. ఇంజినీరింగ్ యొక్క అన్ని విభాగాలలో కూడా ఎఐ ప్రభావం వేగంగా పెరుగుతోందని, భవిష్యత్‌లో ఎఐ కీలక భూమిక పోషించబోతుందని వివరించారు. డా.సీ.భాను కిరణ్, డీన్-ప్లేస్‌మెంట్స్, పీవీకెకె ఇన్నిట్యూట్, ఐసిటి అకాడమీ మధ్య కొనసాగుతున్న బలమైన భాగస్వామ్యాన్ని ప్రస్తావిస్తూ, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ప్రపంచ స్థాయి లెర్నింగ్ రిసోర్సులను ఉపయోగిం చుకోవాలని ప్రోత్సహించారు. ఐసిటి అకాడమీ రీజినల్ మేనేజర్ ప్రవీణ్ విద్యార్థులతో ముచ్చ టిస్తూ.. ఐబిఎం-ఐసిటి అకాడమీ భాగస్వామ్యం ద్వారా లభించే అంతర్జాతీయ సర్టిఫికేషన్లు, ఎఐ ఆధారిత మాడ్యూల్స్ విద్యార్థుల ఉపాధి అవకాశాలను ఎంత గానో పెంచుతాయని వివరించారు. ట్రైనర్ నిథిన్ శామ్యూల్ విద్యార్థుల ఉత్సాహాన్ని మెచ్చుకుని, ఈ కోర్సులో చేరినందుకు అభినందనలు తెలిపారు. వేగంగా మారుతున్న టెక్నాలజీ ప్రపంచంలో నిరంతర అధ్యయనం చాలా అవసరమని ఆయన సూచించారు. సమావేశం చివరలో నిర్వహించిన ఇంటరాక్టివ్ సెషన్ విద్యార్థుల్లో మరింత ఉత్తేజాన్ని కలిగించింది. ఐబిఎం స్కిల్ బిల్డ్ ద్వారా తమ ఎఐ లెర్నింగ్ జర్నీని ప్రారంభిం చేందుకు విద్యార్థులు ఉత్సాహంగా ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ కిషోర్ పల్లె, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



ఏఐపై సాంకేతిక శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు, కళాశాల ప్రతినిధులు

## ప్రత్యేక పంచాయితీ కొరకు తహాశీల్దార్ కు విన్నపం

బుక్కరాయసముద్రం డిశంబర్ 8 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మేజర్ పంచాయితీ ఈ పంచాయితీ పరిదిలో సుమారు 18 కాలనీలు ఉన్నాయి, 2011 జనాబ లెక్కల ప్రకారం 22వేల జనాబ పై చిలుకు ఉన్నారు.14 వేలమంది ఓటర్లు 20 వార్డులు ఉన్నాయి. ఈ మద్య కాలంలో జనాబ పెరిగింది ఓటర్లు పెరిగారు. మేజరు పంచాయితీని విడదీసి కొట్టాలవల్లి, సరళదేవినగర్, విరుపాక్షేశ్వరనగర్, జనచైతన్యనగర్, ఎల్‌బి కాలని, విజయనగర్‌కాలని, అనంతసాగర్‌కాలని, హమాలికాలని, రామిరెడ్డికాలని, గాయిత్రినగర్ దాదాపు 10 కాలనీలు కలిపి ప్రత్యేక పంచాయితీ ఏర్పాటు చేయాలని సోమవారం బుక్కరాయసముద్రం మండల తహశీల్దార్ కు కాలని ప్రజల తరుపున వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగ కాలని వాసులు మాట్లడుతూ పైన తెలిపిన కాలనీల్లో 9 వార్డుమెంబర్స్,10 వేలజనాభ కలిగి ఉంది. అన్ని బుక్కరాయసముద్రం, అనంతపురం నగరంచుట్టూ మురికి వాడల్లో ఉన్నాయి,

ఇక్కడ ఉన్న ప్రజలు ఇతర ప్రాంతాలనుండి జీవనాధారం కోసం అనంతపురం కు వచ్చి అక్కడ వివిద కూలి పనులు చేసుకుంటూ ఇక్కడికి వచ్చి స్థిరపడినవారు ఎక్కవమందిఉన్నారు. అభివృద్దికి అంతగా నోచు కోలేదు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు నిధులు మంజూరు చేస్తున్న మేజర్ పంచాయితీ కావడంతో మౌళిక వసతులు పూర్తిగా కల్పించలేక పోతు న్నారు. మౌళిక వసతుల తోపా టు కాలనీలు అభివృద్ది అంతం త మాత్రమే జరుగుచు న్నాయి, సౌకర్యంకోరకు పరిపా లన వికేంద్రీకరించవలసిన అవ సరం ఎంతైనా ఉందని కాలని ప్రజలు కోరుతున్నారు. మా యొ క్క విన్నపాన్ని మన పంచా యితీలోని గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు అన్ని పార్టీల అఖిల పక్ష నాయకులు ప్రజల అవస రాల, పరిపాలన సౌకర్యం కొరకు సహాయ సహకారాలు అందిం చాలని కాలని ప్రజలు బుల్లే సుజాత, శేషానందరెడ్డి, రామచంద్రరెడ్డి, కప్పల సూరి, బుల్లే రాజా, పాఠం మహబూబ్‌భాషా, నూర్ మహ్మద్, కుళ్ళా యమ్మ, రాజశేఖర్ తదితిరులు కోరుచున్నారు .


ప్రత్యేక పంచాయితీ కొరకు తహశీ ల్దార్ కు వినతిపత్రం అందజేస్తున్న కాలని ప్రజలు

## నియమనిబద్ధతతో జీవితాన్ని గడపటమే వాసవి మాలధారణ ముఖ్యఉద్దేశ్యం

**- వాసవి మాలధారణ ధరించిన ఆర్యవైశ్యులు - ప్రత్యేకతను సంతరించుకున్న మాలధారణ భక్తుల పూజలు**

పామిడి, డిసెంబర్ 08 ప్రభాతవార్త

శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి కృఫ కోసం మాల వేసుకుని ప్రత్యేక పూజలు చేస్తూ నియమనిబద్ధతతో జీవితాన్ని గడపటమే వాలవి మాలధారణ ముఖ్యఉద్దేశ్యం అని మాలధారణ ధరించిన ఆర్యవైశ్య కులస్థులు పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు సోమవారం రాత్రి వాసవి మాలధారణ ధరించిన ఆర్యవైశ్య కులస్థులు అమ్మవారిని కీర్తస్తూ ఆల పించిన గేయాలు, చేసిన పూజలు ప్రత్యేకతను సంతరించు కున్నాయి. ప్రధానంగా ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన వారు మాత్రమే వాసవి మాలధారణ ధరిస్తారని ఇది శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారిని పూజించే ఒక సాంప్రదాయమే అన్నారు. నవరాత్రులు, ప్రత్యేక దినాలు, అమ్మవారికి అంకితం చేసే రోజుల్లోనే వాసవి మాలధారణ ధరిస్తారని తద్వార అమ్మవారి అనుగ్రహం పొందటం, భక్తిని చాటుకోవటం, ఆధ్యాత్మిక చింతన పెంపొంది ంచుకోవటం జరుగుతుందని తెలిపారు. వాసవి మాలధారణ అంటే ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఆర్యవైశ్య వర్గాల


.ప్రత్యేకతను సంతరించుకున్న వాసవి మాలధారణ ధరించిన ఆర్యవైశ్య కులస్థులు


అమ్మవారిని కీర్తస్తూ పూజిస్తున్న మాల ధారణ ధరించిన ఆర్యవైశ్య కులస్థులు.

వారు తమ కులదైవమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి భక్తితో ధరించే మాల అంటూ ఈ సాంప్రదాయం అమ్మవారిపై అచంచలమైన భక్తిని, విశ్వాసాన్ని సూచిస్తుందని తెలియజేశారు. పూర్వం నుండి ఉన్నటువంటి ఆచారానికి తిరిగి పూర్వవైభవాన్ని తీసుకొస్తూ వాసవి మాలధారణ ధరించటం మా అదృష్టంగా భావిస్తున్నామని మాల ధారులైన ఆర్యవైశ్య కులస్థులు వెల్లడించారు.

## ప్రభుత్వ ఉత్తర్వులు ప్రజాస్వామ్య విరుద్ధం

**- కూటమి ప్రభుత్వానికి ఐక్య విద్యార్థి సంఘాల హెచ్చరిక**

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త

విద్యాసంస్థల్లోకి విద్యార్థి సంఘాలని అనుమతించకూడదు అని కూటమి ప్రభుత్వం ఇచ్చినటువంటి ఉత్తర్వులను వ్యతిరేకిస్తూ ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో విద్యార్థి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. విద్యారంగంలో నెలకొన్న సమస్యలని పరిష్కరించాలని పోరాటం చేస్తున్న విద్యార్థి సంఘాలని ఎదుర్కోలేక విద్యార్థి సంఘాలని విద్యాసంస్థల్లోకి అనుమతించకూడదని ఉత్తర్వులు తీసుకురావడం కూటమి ప్రభుత్వ చేతకానితనం అన్నారు.

రేపటి నుంచి దశల వారి పోరాటాలకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించమని, విద్యార్థుల పోరటం కూటమి ప్రభుత్వాన్ని కూల్చే వరకు విశ్రమించదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ యనమల, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఓబీలేసు, ఎన్ఎస్‌యుఐ జిల్లా నాయకులు సివి వినోద్ కుమార్, ఎఐఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు కుళ్లయి స్వామి, హనుమంతు, పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్, ఎఐఎస్ బి జిల్లా ప్రధాన కార్యదర్శి పృధ్వి, ఎఐఎస్ఎ జిల్లా ప్రధాన కార్య దర్శి వివిఎన్ఐవి రాష్ట్ర అధ్యక్షులు టిపి రామన్న, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షు లు సురేష్, ఎపి బిసిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కేశవ, పిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆలం, భారతి ఎఐఎస్ఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి మంజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు

### ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

కదిరి, డిసెంబర్ 8 ప్రభాతవార్త

అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక సహాయానికై నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చెక్కులను పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.31,05,742 రూపాయల చెక్కులను 44 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు.

### హిందూ సమ్మేళన మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యేను ఆహ్వానించిన సేవా సమితి సభ్యులు

కదిరి, డిసెంబర్ 8 ప్రభాతవార్త

కదిరి పట్టణంలో ఈ నెల 13న నిర్వహించే హిందూ సమ్మేళన మహోత్సవ కార్యక్రమానికి శ్రీఖాద్రి లక్ష్మినరసింహస్వామి సేవా సమితి సభ్యులు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌ను ఆహ్వానించారు. సోవమారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సేవా సమితి సభ్యులు కలిసి అందుకు సంబంధించిన పత్రికలను అందజేశారు. ఈ నెల 13న (శనివారం) సాయంత్రం 4 గంటలకు ప్రభుత్వ బాలికల పాఠశాల మైదానంలో హిందూ సమ్మేళనం మహోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయబడిందని, కావున యావత్ హిందూ బంధువులు హిందూ సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది సుబ్బరాజు గుప్తా, శ్రీఖాద్రి లక్ష్మినరసింహ స్వామి ఆలయల ఉప ప్రధాన అర్చకులు డాక్టర్ అర్చకం కుమార రాజాచార్యులు, సేవా సమితి సభ్యులు కుటాల లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

### టేబుల్ టెన్నిస్ పోటీలో విన్నర్స్‌గా ఎస్టీఎస్ఎస్ కళాశాల విద్యార్థులు

కదిరి, డిసెంబర్ 8 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రంలోని ఎస్కే యూనివర్సిటీలో నిర్వహించిన అంతర్‌కళాశాల టేబుల్ టెన్నిస్ పోటీల్లో కదిరి ఎస్టీ ఎస్ఎన్ కళాశాల విద్యార్థులు విన్నర్స్‌గా నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్మిత తెలిపారు. ఈ నెల 7న యూనివర్సిటీలో నిర్వహించిన పోటీలలో దాదాపు 8 కళాశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారని, చివరగా అనంతపురం ఆర్ట్స్ కళాశాల విద్యార్థి నీలపైన కదిరి ఎస్టీ ఎస్ఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎం.లక్ష్మి (థర్డ్ బిఎ), ఎస్.సింధు (2బిఎ), ఎస్.శ్రావణి (థర్డ్ బికాం) విన్నర్స్ కప్‌ను సాధించారన్నారు. వీరికి ప్రిన్సిపాల్, కళాశాల అధ్యాపక బృందం అభినందించారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ డా.పి.నరసింహాచారి పాల్గొన్నారు.

### మట్టిని కాపాడుకోవడానికి సేంద్రియ ఎరువులను వాడండి డాక్టర్ రవేష్ బి.కె.

బళ్లారి, డిసెంబర్ 08 ప్రభాతవార్త: బళ్లారి తాలూకాలోని హగరి ఐసిఎఆర్‌కృషి విజ్ఞాన కేంద్రంలో "ఆరోగ్యకరమైన నగరాలకు ఆరోగ్యకరమైన నేల" అనే థీమ్‌తో ఈరోజు నిర్వహించిన ప్రపంచ నేల దినోత్సవ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభిస్తూ మాట్లాడారు. డిసెంబర్ 5, 2014న అంతర్జాతీయ స్థాయిలో ప్రపంచ నేల దినోత్సవాన్ని తొలిసారిగా జరుపుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలలో నేల సంరక్షణ మరియు నేల లక్షణాల గురించి అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యం అని ఆయన అన్నారు. కృషి విజ్ఞాన కేంద్రంలోని సీనియర్ నేల శాస్త్రవేత్త డాక్టర్ రవి ఎస్ నేల సంరక్షణ గురించి వివరంగా మాట్లాడుతూ, ఆహార ఉత్పత్తి, ఉత్పాదకత మరియు స్థిరమైన భవిష్యత్తును కాపాడుకోవడానికి నేల మరియు నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అవసరమని అన్నారు. వ్యవసాయ పరిశోధన కేంద్రం అధిపతి డాక్టర్ గిరీష్ మాట్లాడుతూ, అధిక రసాయనాల వాడకం వల్ల నేల సంతానోత్పత్తి తగ్గుతోందని అన్నారు. రైతులు సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి సారించి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా హగరి వ్యవసాయ కళాశాల అధ్యాపకులు డా.గోవిందప్ప ఎం.ఆర్., డా.మంజునాథ్, ఎన్. బసవరాజ్, డాక్టర్ నగేష్ బసప్ప, డాక్టర్ ఆనంద్, డాక్టర్ జానవితో పాటు కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీబుగ్గరామలింగేశ్వరునికి పంచామృతాభిషేకాలు

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామికి సోమవారం ఉదయం ఆలయ అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధం గా శ్రీరాజరాజే శ్వరిదేవి అమ్మవా రిని అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయ స్వామికి, నవగ్రహాలకు అర్చకులు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్, కమిటీ సభ్యులు రంగనాథరెడ్డి, సిబ్బంది విజయ్, తదితరులు పాల్గొన్నారు.


శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామిని అలంకరించిన దృశ్యం

### బళ్లారి జిల్లా గొల్లర సంఘానికి గాదెప్పతో సహా 24 మంది కొత్త కార్యనిర్వాహక సభ్యులు ఎన్నికయ్యారు.

బళ్లారి డిసెంబర్ 8 ప్రభాతవార్త: బళ్ళారి జిల్లా గొల్లర సంఘ వార్షిక సర్వసభ్య సమావేశం ఎస్ ఆర్ ఆర్ కాలనీలో సంఘ సమావేశ మందిరం మరియు కృష్ణ దేవాలయాన్ని నిర్మించడానికి ప్రతిపాదించబడిన స్థలంలో అధ్యక్షుడు పి.గాదెప్ప అధ్యక్షతన జరిగింది. సమావేశంలో హాజరైన సభ్యులు సంఘ ఉపనియమాల ప్రకారం చేతులు పైకెత్తడం ద్వారా సభ్యులను ఎన్నుకోవాలని నిర్ణయించారు. దీని ప్రకారం, 2025 నుండి 2028 వరకు రాబోయే మూడు సంవత్సరాలకు సంఘ కార్యనిర్వాహక కమిటీ సభ్యులను సంఘ ఉపనియమాల ప్రకారం చేతులు పైకెత్తడం ద్వారా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పి.గాదెప్ప, లింగరాజు, కె.ఇ. చిదానందప్ప, తిమ్మప్ప యాదవ్, శ్రీ వసంతబాబు, వెంకటేశ్వరరావు, జి.లక్ష్మీనారాయణ సెవెన్ హిల్స్, లక్ష్మీనారాయణస్వామి హనుమప్ప కురుగోడు, బి.భానుదాస్, శ్రీనివాస్ యా దవ్ కౌల్ బజార్, వై.రంగప్ప, రాము ఎం.ఆర్.రమణ గౌడ్, వై.గిరి, రంగప్ప, రాము, ఎం.ఆర్.వెంకటేష్ య్య. కార్యవర్గ సభ్యులుగా యాదవ్, మధుసూదన్, కారిగనూరు, బి.గోపాల్, బి.రమేష్, జి.దొడ్డబసప్ప ఎన్నికయ్యారు.

## నివాళులు అర్పించిన బాణా నాగేశ్వర్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త

రాష్ట్రపతి అవార్డు గ్రహీత, స్కౌట్ మాస్టర్ అబ్రాహామా లింకన్ గుండెపోటుతో మృతి చెందారు. విషయంనతెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ హిందూస్థాన్ స్కౌట్ అండ్ గైడ్స్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వరెడ్డి గుంతకల్లు పట్టణంలోని ఆయన నివాసానికి చేరుకుని అబ్రాహామా లింకన్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.


నివాళులు అర్పిస్తున్న బాణా నాగేశ్వర్‌రెడ్డి

### అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించండి

యాడికి, డిసెంబర్ 8 ప్రభాతవార్త

యాడికి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు సోమవారం తహశీల్దార్, ఎంపి డిఒలను కలిసి వినతిపత్రాలను అందచేశారు. దీంతో అధికారులు స్పందిస్తూ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యాడికి సర్పంచు పంద శ్రీరాములు, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు బాలు మాదిగ, అధికార ప్రతినిధి చిరంజీవి మాదిగ, గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు మాదిగ, ప్రధాన కార్యదర్శి జానకిరాముడు మాదిగ, ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు ఎంపి పుల్లయ్య మాదిగ, నరసింహులు మాదిగ, సూర్యుడు మాదిగ, వెంకటరాముడు మా దిగ, రామాంజనేయులు మాదిగ, నాగార్జున మాదిగ, సుబ్బరాయుడు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.


తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న నాయకులు

### నిరుపేద మహిళలకు తోపుడుబండ్లు పంపిణీ చేసిన విఆర్ రామిరెడ్డి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని 5 మంది నిరుపేద మహిళలకు సోమవారం వైసిపి నియోజకవర్గ మాజీ సమన్వయకర్త విఆర్ రామిరెడ్డి, విఆర్ వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో 5 తోపుడు బండ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఒక్కొక్క తోపుడు బండి ఖరీదు 20 వేల రూపాయలు కాగా లక్ష రూపాయలు విలువచేసే 5 తోపుడుబండ్లను పంపిణీ చేశారు. మహిళలు స్వశక్తితో జీవనోపాధి కల్పించుకుని సంతోషంగా ఆరోగ్యంగా జీవించాలనే లక్ష్యంతో విఆర్ రామిరెడ్డి, విఆర్ వెంకటేశ్వర్‌రెడ్డిలు సేవాభావంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మహిళలు సమాజంలో గౌరవంగా బతకాలన్న ఆశయంతో వారికి తమవంతు చేయూతనివ్వాలనే ఉద్దేశ్యంతో సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు. తాడిపత్రి పట్టణంలో రాబోయే రోజుల్లో కూడా విడతల వారిగా నిరుపేదలకు సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పేరం ఆదినారాయణరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, జయరాం, రామకృష్ణ, శ్రీనివాసులరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



తోపుడుబండ్లు అందచేస్తున్న విఆర్ రామిరెడ్డి

### విత్తనం ముసాయిదా బిల్లులను వేంటనే ఉపసంహరించాలి

పెద్దవడుగూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త

విత్తనం ముసాయిదా బిల్లులను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించాలని రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం పెద్దవడుగూరు మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద ముసాయిదా బిల్లుల ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం సీనియర్ నాయకులు వై.సూర్యనారాయణరెడ్డి, రైతుసంఘం జిలా ఉపాధ్యక్షులు వి.వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ విత్తనం ముసాయిదా చట్టం వలన రైతులు పూర్తిగా నష్టపోతున్నారన్నారు. నకిలీ విత్తనాల వలన ప్రతి సంవత్సరం నష్టపోవడం జరుగుతోందన్నారు. ఈ విత్తనం ముసాయిదాబిల్లు అమలుచేస్తే కార్పోరేట్ రంగానికి కేంద్రం ఊడిగం చేసినట్లే అని నకిలీ విత్తనాల వలన నష్టపోతే నష్టపరిహారం ఇచ్చిన దాఖలాలే లేవన్నారు. తక్షణమే విత్తనం ముసాయిదా బిల్లులు తక్షణమే ఉపసంహరించాలన్నారు. లేకుంటే అన్ని రైతు సంఘాలను కలుపుకుని పెద్దఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తామని వారు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నారాయణ, ఆదినారాయణ, నాగేంద్ర, రంగనాయకులు, సుధాకర్‌గౌడ్, నారాయణస్వామి, కిరణ్, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

### సిఎం రమేష్‌నాయుడు కుటుంబసభ్యులను పరామర్శించిన జె.సి పవన్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త

అనకాపల్లి ఎంపి సిఎం రమేష్ నాయుడు మాతృమూర్తి కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. సోమవారం అనంతపురం జిల్లా టిడిపి నాయకులు జె.సి పవన్‌రెడ్డి యర్రగుంట్ల మండలం పోట్లదుర్తి గ్రామలోని వారి నివానికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరా లని ప్రార్థించారు. అనంతరం కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.


నివాళులు అర్పిస్తున్న జె.సి పవన్‌రెడ్డి

### యూటీఎఫ్ ఎస్ఎస్‌సి మోడల్ పేపర్స్ పుస్తకాల వితరణ

**- సిమ్స్ ఎండి నిసార్‌యాసిన్ చేతుల మీదుగా పంపిణీ**

అమడగూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త

అమడగూరు మండలం చినగానిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు సోమవారం యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం వారు తయారు చేసిన మోడల్ టెస్ట్ పేపర్స్ పుస్తకాలను కదిరి సిమ్స్ ఆసుపత్రి ఎండి నిసార్‌యాసిన్‌ఖాన్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు రవిరాజ్, యూటీఎఫ్ నాయకులు ఖాజాపీర్, ఉమాపతి, ఉపాధ్యాయులు సునీత, హేమలత, విద్యార్థులు పాల్గొన్నారు.


మోడల్ పేపర్స్ పుస్తకాలు అందచేసిన దృశ్యం

### ఎంపి సిఎం రమేష్ కుటుంబసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త

యర్రగుంట్ల మండలం పోట్లదుర్తి గ్రామంలో అనకాపల్లి ఎంపి సిఎం రమేష్‌నాయుడు మాతృమూర్తి కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. సోమవారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి వారి నివాసానికి చేరుకుని సిఎం రమేష్ నాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన మాతృమూర్తి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.


నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే జె.సి

**CHANGE OF NAME**

I, Shaik Baba Fakruddin S/o (Late) Shaik Abdul Rawoof Saheb, Residing at D.No 20/196-7A, Hanumesh Nagar, Guntakal Town Anantapur District, A.P-515801, I have changed my name from Syed Baba Fakruddin (old Name) to Shaik Baba Fakruddin (New Name) and my Father Name also changed from (Late) Abdul Rawoof Saheb Syed (Old Name) to **Shaik Abdul Rawoof Saheb** (New Name) for all purposes

04ATP08_04ATP08.qxd 08-12-2025 PM 11:37 Page 1



## పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం భరోసా
### ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు


సీఎంఆర్ఎఫ్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం డిసెంబర్ 8, ప్రభాతవార్త
రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పేద ప్రజ లకు అండగా ఉం డటం కోసం అనారోగ్య బాధితులకు పేదల ఆరోగ్యంఎప్పటికప్పుడు ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. సోమవారం ప్రజావేదికలో శెట్టూరు మండలం యాటకల్లు గ్రామానికి చెందిన గరుడాపురం ధనుంజయకు వచ్చిన ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వచ్చిన 25,833 రూపాయల చెక్కును స్థానిక నాయకుల సమక్షంలో బాధితుడి తండ్రి బ్రహ్మయ్యకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అందజేశారు. ఈ సందర్భంగా బాధ్యత కుటుం బం ఎమ్మెల్యే సురేంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## గిరిజన గురుకుల బాలికల హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీచేసిన మంత్రి సవిత


విద్యార్థినిలతో సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి సవిత


హాస్టల్లో వంటగదిని తనిఖీ చేస్తున్న మంత్రి

పెనుకొండ డిసెంబర్ 8 (ప్రభాతవార్త):
పట్టణంలోని గిరిజన బాలికల హాస్టల్‌ను సోమవారం రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవిత ఆకస్మికంగా తనిఖీచేశారు.విద్యార్థులు వసతి సౌకర్యాలు, భోజన నాణ్యత, నీటి సరఫరా, పరిశుభ్రత వంటి అంశాలను స్వయంగా పరిశీలించారు.హాస్టల్లో నివసిస్తున్న విద్యార్థులతో మంత్రి సవిత నేరుగా ముచ్చటిస్తూ వారి సమస్యలు, అవసరాలు తెలుసు కున్నారు. భోజనంలో ఏవైనా లోపాలు ఉన్నాయా, నెలకు అందే వస్తువులు సమయానికి అందుతున్నాయా, చదువుకు కావాల్సిన వాతావర ణం సరిగా ఉన్నదా అంటూ ప్రతి అంశాన్ని వివరంగా అడిగి తెలుసుకు న్నారు. విద్యార్థులు తెలియజేసిన సమస్యలను వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. హాస్టల్లో భద్రతా ఏర్పా ట్లు, వంట గది పరిశుభ్రత, గదుల శుభ్రత, వైద్య పరీక్షల రెగ్యులర్ ఫాలో అప్‌పై కూడా మంత్రి ప్రత్యేకంగా పరిశీలించారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలి, ప్రతిరోజు క్రమం తప్పకుండా వ్యాయామంతో పాటు యోగా వంటివి చేయాలని మంత్రి సవిత విద్యార్థులకు సూచించారు.అనంతరం విద్యార్థులతో కలిసి మైదానంలో వాకింగ్ చేశారు.హాస్టల్ అభివృద్ధి కోసం ఇంకా అవసరమైన సదుపాయాల కోసం, త్వరలో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్రైస్తవులు సద్వినియోగం చేసుకోండి
### - టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాసు



మాట్లాడుతున్న టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాసు, హాజరైన క్రైస్తవులు

అనంతపురం డిసెంబరు 08 ప్రభాతవార్త
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాసు క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు విజ్ఞప్తి చేశాడు. సోమవారం స్థానిక సోమ నాథనగర్‌లోని సిలోయము ఏజి చర్చిలో సపోజ్ క్రిస్మస్ సెలబ్రేషన్ ప్రభువుకు మహికరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫెలోషిప్ హానంబుల్ అధ్యక్షుడు రెవ.యం.తిమోతిరావు హాజరై వాక్య సందేశం అందించాడు. ఈ సర్వసభ్యసమావేశంలో ఈటె స్వామిదాసు మాట్లాడుతూ స్వ యం ఉపాధి సబ్సిడి రుణాలు, విదేశీ విద్య, పాస్టర్లకు గౌరవవేతనం, జెరూసలేం యాత్ర, పాస్టర్లకు మ్యారేజ్ లైసెన్స్ మూడేళ్ల వున్న కాలప రిమితిని పదేళ్లకు పెంచి రెన్యూవల్ సౌకర్యం ప్రభుత్వం కల్పించిందన్నాడు. అలాగే చర్చి నిర్మాణాలకు నిధులు, బరియల్ కాంపౌండ్ వాల్ నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తోందన్నాడు. ప్రభుత్వం అందజే స్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సద్వినియోగం చేసుకోవాలని ఆయన క్రైస్తవు లకు విజ్ఞప్తి చేశాడు. అధ్యక్షుడు యెషయా, ఉపాధ్యక్షుడు సి.అనిల్‌కుమార్, కార్యదర్శి వరప్రసాద్, పాస్టర్ కురియన్ డానియల్, సలహాదారులు రెవ నెహెమ్యా నాయక్, రెవ.ఎస్.బి.సచార్, రెవ.ప్రతాప్ కుమార్, పాస్టర్ ఆడమ్,పాస్టర్ డేనియల్ కొండయ్య, పాస్టర్ డేవిడ్‌రాజు, పాస్టర్ జీవరత్నం, పాస్టర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. సర్వసభ్య సమావేశం అనంతరం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దాదాపు300వందల పాస్టర్ కుటుంబాలకు బహుమతులు అందజేశారు.

## అనకాపల్లి ఎంపి సీఎం రమేష్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ


చింతకుంట రత్నమ్మ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ


మంత్రులు, తోటి ఎమ్మెల్యేలతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, డిసెంబర్ 8 ప్రభాతవార్త
అనకాపల్లి ఎంపి సీఎం రమేష్ మాతృమూర్తి చింతకుంట రత్నమ్మ ఇటీవల స్వర్గస్తులయ్యారు. సోమవారం కడప జిల్లా పొట్ల దుర్తి గ్రామంలో నిర్వహించిన పెద్ద కర్మ కార్యక్రమానికి హాజరైన అనకాపల్లి ఎంపి సీఎం రమేష్‌ను, వారి కుటుంబ సభ్యులను శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉక్కు పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, స్పీకర్ అయ్యన్న పాత్రుడు, మంత్రులు వంగల పూడి అనిత, అనగాని సత్య ప్రసాద్, గొత్తిపాటి రవి, అచ్చెంనాయుడు, ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ, కడప జిల్లా టిడిపి అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాస్‌రెడ్డి, 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంక దినకర్, పాయకరావుపేట జనసేన ఇన్‌చార్జ్ శివదత్‌తోపాటు పలువురు ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ చింతకుంట రత్నమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## ఇలా మాట్లడటానికి షేమ్‌గా లేదా.. తోపు పై ఎమ్మెల్యే పరిటాల సునీత ఫైర్
### - 9మంది ఎంపిటీసీలు ఉన్నారు.. ఎంపీపీ ఎన్నికకు రాలేవు - సొంత గ్రామంలో సబ్ స్టేషన్ నిర్మించలేవు.. ఎందుకీ చేతకాని మాటలు - మేము నీలా మాటలు చెప్పలేదు.. పని చేసి చూపిస్తున్నామన్న సునీత - క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ ప్రజలతో సమావేశం

రాప్తాడు, డిసెంబర్ 8 ప్రభాతవార్త
9మంది ఎంపీటీసీలు ఉండి కూడా ఎంపిపి ఎన్నికకు రాలేవు.. సొంత గ్రామంలో సబ్ స్టేషన్ పూర్తి చేయలేవు.. కానీ మాటలు మాత్రం కోటలు దాటుతా యంటూ మాజీ ఎమ్మెల్యే తోపుపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఆమె పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల్ని కలిశారు. తమ వ్యక్తిగత, గ్రామాల్లోని సమస్యలను చెప్పుకునేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రతి ఒక్కరినీ ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు పరిటాల శ్రీరామ్ కూడా కలిశారు. చదువు, ఇల్లు, విద్యుత్, స్థల వివాదాలు, దేవాలయాలు, చర్చిల నిర్మాణాలు వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వీటిలో చాలా వాటికి అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపారు. కక్కలపల్లి కాలనీలో యానిమేటర్ దాదాపుగా 29 లక్షలు కాజేశారని కొందరు ఫిర్యాదు చేశారు. సదరు యానిమేటర్ వైసీపీ ప్రభుత్వం నుంచి కొనసాగుతూ ఉన్నారని, ఇలా డబ్బు కాజేశారని అడిగితే దురుసుగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెన్యూ కంపెనీ సిబ్బందితో సమావేశం నిర్వహించి, నియోజకవ ర్గంలోని వివిధ మండలాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు సహకరించాలని కోరారు. ఇటీవల తోపు చేసిన వ్యాఖ్యల మీద ఆమె తీవ్రంగా స్పందించారు. సొంత మండలంలో రెండు సబ్ స్టేషన్లు పూర్తి చేసే అవకాశం ఉన్నా, పని చేయకుండా పక్క మండలాల్లో నేనే సబ్ స్టేషన్లు నిర్మించానని చెప్పుకుంటున్నారని విమర్శలు చేశారు. సొంత గ్రామంలో రైతులు, ప్రజలు ఇబ్బం దులు పడుతుంటే పట్టించుకోకుండా..ఇప్పుడు మేము సబ్ స్టేషన్ పూర్తి చేస్తే దానిపై కూడా విమర్శలు చేస్తున్నారన్నారు. వాస్తవంగా ఈవిషయంలో తోపుదుర్తి ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. మరో వైపు రామగిరి ఎంపీపీ ఎన్నిక విషయంలో తోపు వ్యవహరి స్తున్న తీరు మీద ఎమ్మెల్యే సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. 9మంది ఎంపీటీసీలు ఉండి కూడా ఎంపీపీ ఎన్నిక కోసం ఎంపీడీఓ కార్యాలయానికి కూడా రాలేకపోతున్నావని అన్నారు. ఇప్ప టికే నాలుగు సార్లు ఎన్నిక వాయిదా పడిందన్నారు. పైగా తామేదో దౌర్జన్యం చేస్తున్నట్టు విమర్శలు చేయడం మంచిదికాదన్నారు. ఎంపీపీ లేకపోవడం వలన మండలంలో చేపట్టాల్సిన పనులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. తాము దౌర్జన్యం చేయాలనుకుంటే నీకు ఆపే శక్తి లేదన్నారు. ప్రజాస్వామ్య యుతంగా ఏదైనా జరగాలని మేము భావిస్తున్నా మన్నారు. ఇప్పటికైనా చేతకాని మాటలు మానుకోవాలని ఎమ్మెల్యే సునీత హితవు పలికారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

## సైనిక కుటుంబాలకు అండగా నిలవడం మనందరి కర్తవ్యం
### - జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

శ్రీసత్యసాయి జిల్లా, డిసెంబరు 8, ప్రభాతవార్త ప్రతినిధి:
దేశ సైనికుల అసాధారణ సేవా భావం, దేశ రక్షణ కోసం చేస్తున్నారని, వారి త్యాగానికి మనమందరం రుణపడి ఉండాలని, సైనికుల కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి పౌరుడి కర్తవ్యమే అని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప ఆధ్వర్యంలో సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.
సాయుధ దళాల పతాక నిధికి జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ విరాళాన్ని హుండిలో వేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్, వివిధ శాఖల జిల్లా అధికారులు తమ వంతు విరాళాన్ని హుండీలో వేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు, సేవా సంస్థలు కూడా విరాళాలు అందించి సైనికుల సంక్షేమానికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. గత సంవత్సరం జిల్లాలో దాతల నుండి సాయిధ దళాల పతాక నిధికి 6.68 లక్షల విరాళాలను సేకరించామని జిల్లా సైనిక సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప కలెక్టర్ కు వివరించారు. 1949 నుండి ప్రతి ఏటా డిసెంబర్ 7 న సాయుధ దళాల పతాక నిధి దినోత్సవాన్ని భారత రక్షణ శాఖ( కేంద్రీయ సైనిక్ బోర్డు) , రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖలు నిర్వహిస్తున్నాయని, సైనికుల స్ఫూర్తి తో ఎన్ సీ సీ , యెన్ ఎస్ ఎస్ యువత సైన్యంలో చేరాలని, దేశ సేవ చేయాలని కోరారు. ఇటీవల ఆపరేషన్ సింధూర్‌లో అమరుడైన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండా అగ్ని వీర్ స్వర్గీయ మూడ్ మురళి నాయక్ తల్లి తండ్రులకు మన రాష్ట్ర ప్రభుత్వం తరఫున 50 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని, 5 ఎకరాల భూ మిని, 300 ల చదరపు గజాల ఇంటి స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ అందజేశారని, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మురళి నాయక్ సమాధిని పాల రాతితో నిర్మించామన్నారు. సమాధి వరకు రూ 16 లక్షలతో సిమెంట్ రోడ్డు ను శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ వేయించారన్నారు. అంతకు ముందు సాయుధ దళాల పతాక దినోత్సవ సందర్భంగా పుట్టపర్తి లోని పలువురు నుండి జగరాజు పల్లి ఏపీ మోడల్ స్కూల్ స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు విరాళాలను సేకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు, పలువురు మాజీ సైనికులు, జగరాజు పల్లి ఏపీ మోడల్ స్కూల్ స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు, సైనిక సంక్షేమ శాఖ సిబ్బంది గిరీష్, అనిల్ పాల్గొన్నారు.


సైనిక సంక్షేమ పతాక నిధికి విరాళం వేస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

## మహా పరినిర్వాణ దివస్.. అంబేద్కర్ 69 వర్ధంతి
### రైల్వే డివిజన్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా

గుంతకల్ రైల్వే, డిసెంబర్ 8 ప్రభాతవార్త
గుంతకల్ డివిజన్ రైల్వేరైల్వే ఇన్స్టిట్యూట్లో నిర్వహించిన మహా పరి నిర్వాణ దివస్ ( డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి ) సభలో గుంతకల్ డివిజ న్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు .భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి సందర్భంగా వారు ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. చంద్రశేఖర్ గుప్తా మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబద్కర్ భావితరాలకు ఆదర్శనీయమని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమ సమాజ స్థాపనకు ఎనలేని కృషి చేశారని, సమాజంలో శాంతిని నెలకొల్పేం దుకు ఆయన కృషి అభినం దనీయమని తెలిపారు. సంస్థ ఉద్యోగులు ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ సంస్థ అభివృద్ధికి తమవంతు చేయూతనందించాలని సూచి ంచారు. భారత రాజ్యాంగ నిర్మాత అట్టడుగు వర్గాల భాగ్యవిధాత యావత్ జాతికి నిత్య స్ఫూర్తి ప్రధాత అని కొనియాడారు.భారతరత్న మన డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలు, వారి జీవితం ఆదర్శనీయం, స్ఫూర్తిదాయకం అని.. ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని చంద్రశేఖర్ గుప్తా పేర్కొన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ గారి జీవితం అందరికీ అనుసర ణీయం అని నేడు వారి మహా పరినిర్వాణ దివస్ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అత్యున్నత భారత రాజ్యాంగం రచించి బడుగు బలహీన వర్గాలకు అన్ని వర్గాల ప్రజలకు వారి హక్కుల పరిరక్షణకు పాటించాల్సిన విధులు, ఆదేశ సూత్రాలు తదితరాలు అందులో పొం దుపరచి అండగా మార్గదర్శకులయ్యారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాలకు ఎంతో అండగా నిలిచారని తెలిపారు. ఎన్నో ఇబ్బందులు ఉన్నా కూడా తన పాఠశాల విద్య పూర్తి చేసి, ఇతర దేశాలైన యుకె, లండన్‌లలో కూడా ఉన్నత విద్యాభ్యాసం చేసిన నిత్య కృషీవలుడు అని అన్నారు. ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ, ఇతర కమ్యూనిటీలలో చిన్న వయసులోనే పిల్లలకు పెళ్లి చేస్తున్నారని, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వారిని చదువు కునే వయసులో తప్పక చదివించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో డివిజనల్ అధికారులు, ఉద్యోగస్తులు స్కూలు పిల్లలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రైల్వే డి ఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా

## ఘనంగా విజయోత్సవ ర్యాలీ
### - ప్రపంచ అంద క్రికెట్ టి20 విజేత కెప్టెన్ దీపిక - ఆత్మవిశ్వాసం నందు అంగవైకల్యం కుదేలు - ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి


విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి, ఎమ్మెల్యే రాజు

అగళి, డిసెంబర్ 8 ప్రభాతవార్త
ప్రపంచ టి20 అంధక్రికెట్ విజేతగా భారత దేశం నిలిచింది. అందులో కెప్టెంగ్ వ్యవహరించిన దీపిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గం కంబాలపల్లికి చెందిన వారు. ప్రపంచ కప్ విజేతగా భారత్‌ను నిలబెట్టిన దీపికకు ఘనంగా సన్మానం సోమవారం జరిగింది. ముందుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి జూనియర్ కళాశాల వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, ప్రముఖ నటుడు సాయికుమార్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన సన్మాన సభలో ముఖ్య అతిథులుగా బిసి సంక్షేమశాఖ మంత్రి సవిత, పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి, జడ్పిటిసి ఉమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ.. కంటి చూపు కనబడని విషయాన్ని పక్క పెట్టి దాన్నే ఆయుధంగా మలుచుకుని భారత దేశాన్ని దీపిక విజేతగా నిలిఇపారని ఇది భారతదేశం గర్వించ దగ్గ విషయమన్నారు. ఎమ్మెమల్యే రాజు మాట్లాడుతూ.. పేదరి కం, అంగవైకల్యం, ఇవేవీ అడ్డురాక ఆత్మవిశ్వాసం అనే ఆయుధంతో టి20 ప్రపంచ కప్‌ను గెలు పొందారని, అది దీపిక నాయకత్వ ంలో గెలవడం గర్వ కారణం అన్నారు. ప్రపంచకప్ విజేతగా నిలిపినందుకు భారత దేశం ఆంధ్ర రాష్ట్రం సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గ ప్రజలు గర్వ పడుతు న్నారని ఆమె సాధించిన విజయం అసమాన్యమైనదని దీపికను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పే స్వామి మాట్లాడుతూ.. దీపిక సామాన్యమైన పేద కుటుంబంలో పుట్టి ప్రపం చ విజేతగా జట్టును నిలిపిందని, ఆమె నాయకత్వం ఆదర్శంగా తీసుకుని ఆమె అడుగు జాడల్లో నిలవాల్సిన అవసరం ఉందన్నారు. జీవితంలో విజ యం సాధించాలంటే నిరంతరం శ్రమించాలన్నారు. విజయం ముందు ఏవీ నిలబడవని విజయం క్రీడల్లో కాని చదువుల్లో కాని క్రమ శిక్షణతో నిరంతరం శ్రమిస్తే విజయం దరి చేరుతుందన్నారు. అంగవైకల్యాన్ని ఆయుదంగా చేసుకుని ప్రపంచ కప్ విజేతగా నిలిపి భారత జెండాను రెపరెప లాడించి oదన్నారు. విజేత క్రికెట్ క్యాప్టెన్ దీపికపై పూల వర్షం కురిపించారు. అనంతరం ఘనంగా సన్మానించారు. దీపిక కుటుంబా నికి పుట్టపర్తిలో 10 సెంట్ల ఇంటి జాగాను ఇస్తున్న ట్లు కలెక్టర్ శ్యాం ప్రసాద్ ప్రకటించారు. జూనియర్ కళా శాల మైదానాన్ని దీపిక మైదానంగా నామకరం చేశారు. సొంత గ్రామం కంబాల పల్లిలో 5 ఎకరాల భూమి ఇవ్వడానికి రెవెన్యూ అధికారులు నిర్ణయించారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల, ఎమ్మెల్యే ఎం ఎస్. రాజు, మంత్రి సవిత, ఎమ్మెల్యే సింధూర రెడ్డి, కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్‌పి సతీష్ తదితరులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా దీపికను సన్మానించారు. మంత్రి సవిత తన సొంత డబ్బు 216000 అందజేశారు. అదే విధం గా ఎమ్మెల్యే ఎంఎస్. రాజు 2 లక్షలు ప్రధానం చేయగా యాదవ సంఘం వారు 2 లక్షలు, ఐదు మండలాలకు సంబంధించి వ్యవసాయ శాఖ సంఘం వారు లక్ష, అమరాపురం మండల నాయకులు 50వేలు, జడ్పిటిసి ఉమేష్ 10వేల నగదును టి20 ప్రపంచ కప్ విజేత దీపికకు అందజేశారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర వక్కలిగ కార్పోరేషన్ చైర్మన్ లక్ష్మినారాయణ, తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మార్కెట్‌యార్డు చైర్మన్ గురుమూర్తి, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, మార్కెట్‌యార్డు డైరెక్టర్లు శివరాములు, కెంచు యాదవ్, మాజీ ఎంపిపిలు బసవరాజు, నరసింహప్ప, కన్వీనర్ తిప్పేస్వామి, శివన్న, జయరామ్, రాజ్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ హెడ్ మాస్టార్ మాకొద్దు బాబోయ్
### చిక్కీలు హెడ్మాస్టరే తింటాడు విద్యార్థులు - విద్యార్థుల పొట్ట కొడుతున్న హెడ్మాస్టర్ ను సస్పెండ్ చేయాలి విద్యార్థి సంఘాల నాయకులు - రోడ్డు పై బైఠాయించిన విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థి సంఘాల నాయకులు


ధర్నా చేపట్టిన విద్యార్థులు, తల్లి దండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు


విద్యాశాఖ అధికారులు కు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న విద్యార్థులు దృశ్యాలు

గుమ్మఘట్ట డిసెంబర్ 08 ప్రభాత వార్త
గుమ్మఘట్ట మండలం పూలకుంట గ్రామంలో అయ్యప్ప నగర్‌లో ఉన్నటువంటి మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఓ హెడ్ మాస్టర్ చూపిస్తున్న చుక్కలు అంతాఇంతా కాదు వివరాలు ఇలా ఉన్నాయి విద్యార్థులు వారి తల్లిదండ్రులు విద్యార్థి సంఘాల నాయకులు తెలిపిన వివరాల మేరకు అనంతపురం జిల్లా గుమ్మఘట్ట మండలం పూలకుంట గ్రామంలో అయ్యప్ప నగర్ లోని స్థానిక ప్రాథమిక స్కూల్ నందు విద్యార్థులకు న్యాయమైన భోజనం అందించలేక విద్యార్థులకు సరిపడా మెనూ ప్రకారంగా భోజనం అందించ లేక విద్యార్థులు సతమతమవు తున్నారు అదేవిధంగా బాత్రూమ్స్ ఉన్నప్పటికీ కూడా వాటికి బీగాలు వేసుకొని బీగాలు తీయకుండా విద్యార్థులు బయటకు వెళ్లే పరిస్థితి అక్కడ నెలకొంది ఆఖరికి ఉపాధ్యాయులు కూడా బాత్రూమ్ కి వెళ్లాలంటే బయటకు వెళ్లే పరిస్థితి నెలకొంది తాగునీరు సౌకర్యం కూడా బయట నుంచి వాటర్ బాటిల్స్ బయట నుంచి తెచ్చుకునే పరిస్థితి నెలకొంది విద్యార్థుల తల్లిదండ్రులతో కూడా అసభ్యకరంగా మాట్లాడుతూ దుర్భాషలాడుతూ మాట్లాడుతున్న టువంటి పరిస్థితి ఉంది అక్కడున్నటువంటి ప్లాంట్ కూడా పనిచేయడం లేదు గతంలో కూడా ఈ హెడ్మాస్టర్ పై మూడు సార్లు సస్పెండ్ కావడం జరిగింది దీనిపైన విచారణ చేసి హెడ్మాస్టర్ పై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి రోడ్డు పై ధర్నా నిర్వహించారు గుమ్మఘట్ట ఎస్సై ఈశ్వరయ్య ధర్నా చేపట్టిన విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థి సంఘాల నాయకులు విద్యా శాఖ అధికారుల తో మాట్లాడి డిప్యూటీ డిఈఓ మల్లారెడ్డి ఎంఈఓ సోమశేఖర్ స్పందించి విద్యార్థులకు న్యాయం చేస్తామని చెప్పడంతో ధర్నా విరమించడం జరిగింది విచారణ చేసి హెడ్ మాస్టర్ పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘాల నాయ కులు డిమాండ్ చేశారు అంతేకాకుండా గతం లో సెప్టెంబర్ 5 న ప్రభాత వార్త లో ఇదే స్కూల్ విషయంలో హెడ్మాస్టర్ టీచర్లు విద్యార్థుల తల్లిదం డ్రులు వాదన విషయంలో వార్త ప్రచురించింది విద్యాశాఖ అధికా రులు ఎంత మాత్రం విచారణ చేయకుండా కనీసం ఎంక్వైరీ చేయకుండా వదిలే శారు అప్పుడే శాఖాపరమైన చర్యలు తీసుకునింటే ఇప్పుడు విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థి సంఘాల నాయకులు రోడ్డు మీదకు రావాల్సి వచ్చిం దని ప్రజలు మాట్లాడుకుంటున్నారు హెడ్మాస్టర్ కారు కడిగి తుడవమం టాడు.
విద్యార్థి (అబ్బాయి )మా హెడ్మాస్టర్ సారు కారు కడిగి తుడవమం టాడు మేము బాత్రూం లోకి పోకుండా బీగాలు వేసుకుంటాడు ఇష్టానుసా రంగా కొడతాడు అంటూ ఓవిద్యార్థి ఆవేదన మా చిక్కీలు హెడ్మాస్టరే తింటాడు
విద్యార్థిని (బాలిక)మాకు ఇస్తున్న చిక్కీలు హెడ్మాస్టరే తింటాడు ఇంటికి కారు డిక్కీ లో వేసుకొని పోతాడు ఎలాపడితే అలా మాట్లాడుతాడు పని చేసే ఆయా వాళ్ళని కూడా తిరుగుతున్నట్లు విద్యార్థులు తెలిపారు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తెలుపుతాం డిప్యూటీ డిఈవో పూలకుంట గ్రామంలో అయ్యప్ప నగర్ లోని స్కూల్లో లో జరిగిన విష యాన్ని వ్రాత పూర్వకంగా తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు విద్యార్థులు తల్లి దండ్రులు విద్యార్థి సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు ఈ విషయం పై ఉన్నతాధికారులు దృష్టికి తీసుకుని వెళ్తానని చెప్పారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఈవో మల్లారెడ్డి,ఎం ఈ వో సోమశేఖర్, ఎస్సై ఈశ్వరయ్య,విద్యార్థులు విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొనడం తదితరులు జరిగింది

## కోటి సంతకాలతో కూటమి ప్రభుత్వం ఆలోచన మారాలి
### మాజీ మంత్రి సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్


కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి శైలజనాథ్

బుక్కరాయసముద్రం డిశంబర్ 8 ప్రభాతవార్త
కోటి సంతకాలతో కూటమి ప్రభుత్వంలో మార్పు రావాలని మెడికల్ కళాశాలల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాలతో అయినా చంద్రబాబు నాయుడుకు బుద్ధిమారాలని మాజీ మంత్రి వైసీపీ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ అన్నారు. సోమవారం బుక్కరాయ సముద్రం మండల పరిది లోని రోటరీపురం దగ్గర ఉన్న ఎస్ఆర్ఐటిఐ ఇంజనీరింగ్ కళాశాల దగ్గర కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా డాక్టర్ శైలజనాథ్,తోపాటు నియోజక వర్గం పరిశీలకులు ఎల్ఎం మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ రాష్ట్రంలో విద్యా,వైద్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి, కూటమి ప్రభు త్వం అవలం బిస్తున్న ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రవేటీకరణ నిర్ణయం విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టి ప్రయత్నం ప్రజల డబ్బుతో ప్రజల అవసరాలకోసం నిర్మించిన మెడికల్ కళాశాలలను ప్రవేటీవ్యక్తుల చేతుల్లోకి అప్పగించడం ఎంతటి దుర్మార్గపు ఆలోచనో ప్రజలే ఈ రోజు అవగాహన చెందుతున్నారు.కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ఈ తప్పు నిర్ణయానికి వ్యతిరేకంగా విద్యార్థులు,యువత కోటి సంతకాల ఉద్యంలో పాల్గొనడం ఎంతో ఆశాజనకమైన విషయం,కోట్లాది ప్రజలమాట వినకుండా వారి భావాలను అర్థం చేసుకోకుండా పాలన చేయాలని ప్రత్నిస్తే ఈ సంతకాల శక్తితో అయినా చంద్రబాబునాయుడు ఆలోచన మారాలన్నారు .ప్రవేటీక రణ వల్ల కార్పొరేట్ సంస్థలకు లాభం,నష్టం పేదలకు మధ్యతరగతి కుటుం బా లకు,చదుకోవడానికి అవకాశాలు కోల్పోయే వేలాది మంది విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి,జడ్పిటీసీ నీలం భాస్కర్,సర్పంచు పార్వతి, మాజీ జడ్పిటీసీ గువ్వల శ్రీకాంత్‌రెడ్డి,పూలనారాయణ స్వామి,రాధమనోహర్‌రెడ్డి, కొర్రపాడు వైస్ ప్రసిడెంటు శ్రీనివాసురెడ్డి,వైసీపీ నాయకులు రోటరీపురం గంగరాజు,నాగ,నాగరాజు, వడ్డేసత్తి,బుక్కరాయ సముద్రం మాజీ డీలర్ సత్తి, ఈశ్వరయ్య,పవన్‌సాయి,నిమ్మల భాస్కర్, తదితిరులు పాల్గొన్నారు.

## మీ అభిమానం నా ఆస్తి... కెప్టెన్ దీపిక

( మొదటి పేజీ తరువాయి ) విశ్వవిజేతగా నిలిచిందన్నారు ఇదే స్ఫూర్తితో ప్రతి విద్యార్థి ఎదగాలని పేర్కొన్నారు ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినులు దీపికను ఆదర్శంగా తీసుకొని ఎదగాలని ఆమె పేర్కొన్నారు.కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ క్రికెట్లో విన్నింగ్ షాట్ ప్రత్యేక అనుభూతి అలాంటి విన్నింగ్ షార్ట్ తో ప్రపంచ కప్ అందించిన దీపికకు అభినందనలు తెలియజేశారు.దీపిక చూపు లేదని నిరుత్సా హ పడకుండా కలలను నిజం చేసేందుకు కష్టపడి సాధించిన విజయం జిల్లాకే గర్వకారణం అన్నారు. మడకశిర ఇండోర్ స్టేడియంకు దీపిక ఇండోర్ స్టేడియం అని నామకరణం చేస్తామని తెలిపారు.ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ దీపిక విజయం ప్రతి విద్యార్థి యువత స్ఫూర్తితో తీసుకొని రాణించాలని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ మడకశిర ముద్దుబిడ్డయినటువంటి దీపిక సాధించిన విజయం మడకశిరకే గర్వకారణమని పేర్కొన్నారు.దీపికను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రాధాకృష్ణ. మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు.రాష్ట్ర వక్కలిగ చైర్మన్ లక్ష్మీనారాయణ.మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ భక్తర్. ఎస్టీ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటప్ప. ఐదు మండలాల కన్వీనర్లు.సర్పంచు లు. కౌన్సిలర్లు వైస్ చైర్మన్ వెంకట లక్ష్మమ్మ. సుభద్ర నాగేంద్ర. ఉమాశంకర్. మేఘన రమేష్.విక్రమ్. బలరాం. పట్టణ కార్యదర్శి తిమ్మరాజు. తెలుగు యువత నాయకుడు అశ్వత్త నారాయణ. క్లస్టర్ కో ఆర్డినేటర్ రవికుమార్. క్రికెట్ జట్టు కెప్టెన్ లు డాక్టర్ రవి శంకర్. మడకశిర క్రికెట్ జట్టు క్రీడాకారులు.విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


కెప్టెన్ దీపికకు స్వాగతం పలుకుతున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు.